విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 56 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 13 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 56 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 13 THUSDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# నారా చంద్రబాబు నాయుడు అనే నేను...

## పీఎం మోడీ సమక్షంలో చంద్రబాబు ప్రమాణస్వీకారం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో గన్నవరం సమీపంలోని కేసరపల్లి లో ఏర్పాటు చేసిన వేదిక పైన కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిఐపిలు, సినీ రాజకీయ ప్రముఖుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.

**ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు**

వేదికపై చీఫ్ సెక్రటరీ విజ్ఞప్తి మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుతో ప్రమాణస్వీకారం చేయించారు.. నారా చంద్రబాబు నాయుడు అనే నేను అంటూ.. ఆయన చెప్పగానే ప్రజలంతా జయజయ ధ్వానాలు చేశారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసంతో పనిచేస్తానని భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడతానని, నా కర్తవ్యాన్ని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

**ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణం.. సంతోషంలో అభిమాన గణం**

భయంగాని రాగద్వేషాలు గాని లేకుండా ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక వేదిక పైన చంద్రబాబు నాయుడు.. నారా చంద్రబాబు నాయుడు అనే నేను అనే క్షణం కోసం ఎదురు చూసిన అభిమానుల కోరిక తీరింది. సభా ప్రాంగణం అంతా సంతోషంతో కూడిన కేరింతలతో మారుమోగిపోయింది.

**ప్రధాని మోడీతో పాటు అతిరథ మహారధుల సమక్షంలో చంద్రబాబు ప్రమాణం**

భారత ప్రధాని నరేంద్ర మోడీ హెూం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు ఇతర రంగాల అతిరథ మహారధులు, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీకాంత తదితరులు ఉన్నారు. అందరి సమక్షంలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. వేదికపై చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కళ్ళలో ఆనందం కనిపించింది, ముఖ్యమంత్రిగా తన కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తానని చంద్రబాబు ప్రమాణం చేశారు.

**ఏపీ సీఎం ప్రమాణ స్వీకారం.. దేశం యావత్తు తిలకించిన ఆసక్తికర ఘట్టం**

అంతకు ముందు చంద్రబాబు గన్నవరం విమానాశ్రయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు, మరో 24 మంది నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఘట్టం తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు దేశం యావత్తు ఆసక్తిగా తిలకిస్తుంది.

# కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను....

## ప్రమాణస్వీకారంతో దద్దరిల్లిన సభాప్రాంగణం.. చిరంజీవి భావోద్వేగం, వేదికపై అపురూపఘట్టం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో ప్రాంగణంలోని వారంతా లేచి నిలుచుని చప్పట్లతో అభినందనలు తెలియజేశారు. జయజయ ధ్వానాలతో ప్రాంగణం మారుమోగిపోయేలా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**పవన్ కళ్యాణ్ ప్రమాణం .. మార్మోగిన సభా ప్రాంగణం**

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పవన్ కళ్యాణ్ కూడా ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంగా అవకాశం పక్కా అంటున్నారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు గన్నవరంలోని కేసరపల్లిలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార సభా వేదికగా కొణిదల పవన్ కళ్యాణ్ అనే నేను అంటూ ప్రమాణస్వీకారం మొదలుపెట్టిన వెంటనే సభాప్రాంగణం అంతా మారుమోగిపోయింది.

**అన్న చిరంజీవి కాళ్ళకు నమస్కరించిన పవన్ కళ్యాణ్**

అక్కడి పరిసర ప్రాంతాలన్నీ దద్దరిల్లాయి. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని వేదికపై నుండి తిలకించిన సోదరుడు మెగాస్టార్ చిరంజీవి పట్టరాని సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యారు . తన తమ్ముడి కష్టానికి తగిన ఫలితం దక్కిందని మెగాస్టార్ సంతోషించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వేదికపై ఆసీనులైన అతిథులందరికీ నమస్కరించిన పవన్ కళ్యాణ్ తన సోదరుడు మెగాస్టార్ చిరంజీవి వద్దకు వెళ్లి కాళ్లకు నమస్కరించి తన సంస్కారాన్ని తెలియజేశారు.

**పవన్ కళ్యాణ్ ను గుండెలకు హత్తుకున్న చిరంజీవి**

తన అన్న పట్ల తనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. దీంతో పవన్ కళ్యాణ్ ను చిరంజీవి ప్రేమగా దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకున్నారు. ఈ దృశ్యం ప్రతి ఒక్కరినీ ఉద్వేగానికి గురి చేసింది. రాజకీయాల్లో అడుగుపెట్టిన నాటినుండి పవన్ కళ్యాణ్ ఎన్నో కష్టనష్టాలను చవిచూసి ఫైనల్ గా మంత్రి కావడం ప్రతి ఒక్కరికి సంతోషం కలిగించింది.

**తనను అవమానించిన వారికి సమాధానం చెప్పిన పవన్ కళ్యాణ్**

ఒకప్పుడు ఎమ్మెల్యేగా అసెంబ్లీ గేటు కూడా తాకనీయబోమని పవన్ కళ్యాణ్ ను అవమానించిన వారందరికీ తాను సాధించిన విజయంతో సమాధానం చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సీజేఐ ఎన్వి రమణ తదితరులు అలాగే సూపర్ స్టార్ రజనీకాంత్, మెగాస్టార్ చిరంజీవి సమక్షంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రమాణం చేశారు.

**ఏళ్ళ తరబడి ఈ ఘట్టాన్ని చూడటానికి ఎదురు చూస్తున్న జనసైనికుల సంతోషం**

ఇక ఏపీ రాజకీయాలలో తన పవర్ ను చూపించనున్నారు. ఈ ఘట్టాన్ని చూడడానికి సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం తో సంబరాలు జరుపుకుంటున్నారు వాడవాడలా ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అందరూ తిలకించేలా ఏర్పాట్లు చేసి వేడుకలు చేసుకున్నారు.

# వైజాగ్ స్టీల్ పై ఇలా ! ప్రత్యేక హెూదాపై అలా !

## తేల్చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ..!



అమరావతి:ఏపీలో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం తర్వాత కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మ..ఇవాళ రాష్ట్రానికి చెందిన రెండు కీలక అంశాలపై స్పందించారు. ముఖ్యంగా ఎన్నికల అంశంగా కూడా మారిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణతో పాటు ప్రత్యేక హెూదాపై తమ స్టాండ్ ఏంటో తేల్చిచెప్పేశారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై తిరిగి కేంద్రంతో మాట్లాడతానని ఉక్కు శాఖ సహాయ మంత్రి అయిన శ్రీనివాసవర్మ హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు సెంటిమెంట్తో కూడుకున్నదని వ్యాఖ్యానించారు. కాబట్టి ప్రైవేటీకరణ ఆపేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.ప్రజలకు మేలు జరిగేలా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఏపీకి ప్రత్యేక హెూదా డిమాండ్ పై కూడా కేంద్రమంత్రి వర్మ స్పందించారు. ప్రత్యేక హెూదా ముగిసిపోయిన అంశమని తేల్చిచెప్పేశారు. ఏపీకి కేంద్రం స్పెషల్ ప్యాకేజీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. కాబట్టి ఇక ప్రత్యేక హెూదా చర్చ లేదన్నారు.మరోవైపు రాబోయే ఐదేళ్లు కూటమితో కలిసి ముందుకెళ్తామని శ్రీనివాసవర్మ తెలిపారు. సమస్యలతో సంబంధం లేకుండా కూటమితో కలిసి ప్రయాణం సాగిస్తామన్నారు. దీంతో వర్మ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# చంద్రబాబు పేషీలో కీలక అధికారి నియామకం



అమరావతి: ఏపీలో ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన చంద్ర బాబు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడు గులేస్తున్నారు. ఇందుకోసం ముందుగా తన పేషీని సిద్ధం చేసుకుంటున్నారు.బుధవారం సీఎంగా ప్రమా ణస్వీకారం తర్వాత తనకు ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచం ద్రను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తు తం పోస్టింగ్ లేని రవిచంద్రను తన కార్య దర్శిగా చంద్రబాబు నియమించుకున్నారు. అనంతరం చంద్రబాబు కేబినెట్ లో మంత్రుల కు శాఖల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ ప్రమాణస్వీకారం చేసిన మంత్రుల్ని పిలిపించుకుని మాట్లాడు తున్నారు. ఈ సాయంత్రం మంత్రిత్వ శాఖలపై ప్రకటన రానుంది. అనంతరం చంద్రబాబు తిరుమల దర్శనానికి బయలుదేరి వెళ్లనున్నారు. ఐదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు తిరుమల దర్శనం చేసుకో నున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం ఆయన దర్శనం చేసుకుంటారు. మరోవైపు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు చంద్రబాబు సిద్ధమవు తున్నారు. గురువారం సాయంత్రం 4.41 నిమిషాలకు సచివాలయంలోని ఫస్ట్ బ్లాక్ లో ఉన్న సీఎంవోలో ఆయన బాధ్యతలు చేపడతారు. అనంతరం ఐదు కీలక అంశాలపై సంతకాలు పెట్టబో తున్నారు. ఇందులో మొదటికి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై, రెండోది ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుపై, మూడోది పెన్షన్ల పెంపుపై, నాలుగవ సంతకం అన్న క్యాంటీన్ల పునరు ద్ధరణపై, ఐదవ సంతకం స్కిల్ సైన్సెస్ ఫైలుపై చేయబోతున్నారు.

# ఎన్డీయే కూటమి ఏపీ కీర్తిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది: ప్రధాని మోదీ



అమరావతి: తెదేపా, జనసేన, భాజపా కూటమి ఆంధ్రప్రదేశ్ కీర్తిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏపీలో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై ప్రధాని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు."ఏపీ నూతన మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యా. సీఎంతో పాటు ప్రమాణం చేసిన మంత్రులందరికీ అభినందనలు. రాష్ట్ర యువత ఆకాంక్షలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని మోదీ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నూతన ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు హాజరయ్యారు.

# చంద్రబాబు, పవన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ షర్మిల



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబుకు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆమె లేఖ విడుదల చేశారు."ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మీ పాలన సాగాలి. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తూ శాంతిభద్రతలు కాపాడాలి. గడిచిన ఐదేళ్లలో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలి. పవన్ కల్యాణ్ సహా మంత్రులందరికీ శుభాకాంక్షలు" అని లేఖలో పేర్కొన్నారు.

# ట్యాంకర్ మాఫియా నీటిని మింగేస్తుంటే ఏం చేస్తున్నారు..?

దిల్లీ: దేశ రాజధాని నగరం దిల్లీ నీటి సంక్షోభాన్నిఎదుర్కొంటోంది. ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.ఈ ట్యాంకర్ మాఫియా కట్టడికి, నీటి వృథాను అరికట్టడానికి ఆప్ నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులుజలాలు విడుదల కోరుతూ అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం స్పందించింది."ట్యాంకర్ మాఫియా విస్తృతంగా కనిపిస్తోంది. ఆ నీటినంతా ఆ మాఫియా మింగేసింది. నీరు వృథా అవుతోంది. దానిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తోన్న నీరు ఎటుపోతోంది? ప్రజలు బాధపడుతున్నారు. మీడియాలో ఆ దృశ్యాలను మేం చూస్తున్నాం. వేసవిలో నీటి ఎద్దడి పదేపదే ఎదురవుతుంటే.. వృథాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?" అని ప్రశ్నించింది.



కోర్టుముందు ఎందుకు అసత్య ప్రకటనలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే.. ఆ పని పోలీసులకు అప్పగిస్తామని వ్యాఖ్యానించింది.దీనిపై దిల్లీ తరఫు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపించారు. నీటి వృథా కట్టడికి తీసుకుంటున్న చర్యలను వెల్లడించిన ఆయన.. వాటిపై ఒక అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆ దిశగా వెంటనే నివేదికను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నారంటూ ఈ సందర్భంగా హిమాచల్ ప్రభుత్వాన్ని కూడా మందలించింది. అలాగే విచారణను గురువారానికి వాయిదా వేసింది.హరియాణా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ దిల్లీ ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్దికాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. హరియాణా, యూపీ, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనపు నీటిని విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. రాష్ట్రం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వేళ దిల్లీలో నిర్మాణ ప్రదేశాల్లో నీటి వినియోగం, వాహనాలను కడగడం వంటి వాటిపై ప్రభుత్వం నిషేధించింది. నీటిని వృథా చేసిన వారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అత్యున్నత ఐదువేలు

దాదాపు నూట నలభై కోట్ల మంది భారతీయుల్లో ఒక పదకొండు వేల మంది తలా వంద రూపాయలు ఇస్తే ఎంతవుతుంది? పోనీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల నుంచి, ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజల నుంచి కలిపి వేయిమంది తలా వంద రూపాయలు ఇస్తే ఎంతవుతుంది?లెక్క తరువాత మాట్లాడుదాం. 'సినిమా రంగంలో రచయితకు అత్యంత తక్కువగా డబ్బు ఇవ్వాలని నిర్మాతకు ఎందుకనిపిస్తుందంటే అతను ఖాళీ చేతులతో వస్తాడు కనుక' అని రచయిత సౌదా అంటాడు. నిజమే. మేకప్ వేసేవాడు పెద్ద కిట్ తెస్తాడు. విగ్గులకు డబ్బు అడుగుతాడు. కాస్ట్యూమ్ డిజైనర్ బోలెడన్ని బట్టలు కొనాలి కనుక బిల్లు ఎక్కువ. సినిమాటోగ్రాఫర్ కెమెరాలు, లెన్సులు, క్రేన్లు, భారీ పరికరాలు... ఇన్ని వాడుతున్నాడంటే అతనికి ఎంతిచ్చినా తక్కువే. కళా దర్శకుడు వేసే సెట్ కనిపిస్తుంది. మ్యూజిక్ డైరెక్టర్ దగ్గర వాద్యాల బృందం కనిపిస్తుంది. మరి రచయిత దగ్గరో? ఒక తెల్లకాగితం, పెన్ను. ఐదు రూపాయల పెన్ను జేబులో పెట్టుకుని వచ్చేవాడికి, కాగితం మీద అప్పటికప్పుడు రాసిచ్చి వెళ్లేవాడికి డబ్బు ఇవ్వడం అవసరమా అని నిర్మాతకేం ఖర్మ, ఎవరికైనా అనిపిస్తుంది. చిత్రమేమిటంటే సినిమా 'సీన్ పేపర్' నుంచే మొదలవుతుంది. దానిని రచయితే రాయాలి. తన దగ్గరకు వచ్చిన ఆసామీకి టీ ఇచ్చి, అతను తాగి కప్పు దించే లోపలే పాట రాసి ఇచ్చాడట ఆత్రేయ. 'ఐదు నిమిషాల్లో రాశారు. దీనికింత డబ్బు ఇవ్వడం అవసరమా' అన్నాడట ఆసామీ లాల్చీ జేబులో చేయి పెట్టి నసుగుతూ. ఆత్రేయ మొహమాటపడక డబ్బు అందుకుని 'ఈ ఐదు నిమిషాల వెనుక ముప్పై ఏళ్ల తపస్సు ఉంది నాయనా' అన్నాడట. రచయిత చేతికి పని చెప్పే మెదడు ఉందే, అది రాతకు తయారుగా ఉందే, ఆ మెదడు అలా తయారు కావడానికి రచయిత ఏమేమి చేసి ఉంటాడు? ఎన్ని రాత్రులను పుస్తకాలు చదువుతూ తగలెట్టి ఉంటాడు?ఎన్ని తావుల్లో తిరుగుతూ మనుషుల్లో పాత్రలను వెతుకుతూ వారి చెమట, కన్నీరు, రక్తపు చారికలు పూసుకుని ఉంటాడు? వారి సద్బుద్ధుల చందనంలో, దుర్బుద్ధుల దుర్గంధంలో వారే తానై బతికి ఉంటాడు? ఆ రాత్రి ఉదయించిన సంపూర్ణ చంద్రుడి రంగును సరైన మాటల్లో వర్ణించడానికి ఎన్ని గుప్పుల పొగను తాగి ఊపిరిని నలుపు చేసుకుని ఉంటాడు? ఒక గొప్ప వాక్యం కోసం ఎన్ని వందల కాగితాలను చించి ఉంటాడు? ఒక కావ్యజన్మ కోసం ఎన్ని ఊహా పరిష్వంగాలలో పదేపదే సొమ్మసిల్లి ఉంటాడు?లాల్చీ, పైజామా, జేబులో పెన్నుతో అతడు ఎదురు పడినప్పుడు- అవశ్యం- అతని మేధాశ్రమ ఏదీ కనిపించదు. కనుక కలం పట్టి అతను రాసే రాతకు అత్యల్ప రుసుము ఇవ్వవచ్చనే ఆనవాయితీ ఎవరైనా పాటించవచ్చు. కథకు, కవితకు 500 రూపాయల పారితోషికం ఇవ్వొచ్చు. ఇవ్వక ఎగ్గొట్ట వచ్చు. పదుగురిని అడిగో, పి.ఎఫ్ బద్దలు కొట్టో పుస్తకం వేస్తే అమ్మిన ప్రతుల సొమ్ము అమ్మకందారు ఇవ్వొచ్చు. ఇవ్వక పోవచ్చు. పబ్లిషర్లు ఎవరైనా ఉంటే వారు రాయల్టీ ఇవ్వొచ్చు. ఇవ్వకపోనూవచ్చు. ఒకసారి రచయిత పుస్తకం వేశాక వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ తదితరాలలో ఉండే సాహితీ సూక్ష్మక్రిములు అది తమ సొంతంగా భావించి వందలాది పి.డి.ఎఫ్‌లు పంచొచ్చు... పుస్తకం కొనకనే చదువుకోవచ్చు. ఇవన్నీ ఇలాగుంటే తెలుగునాట సాహితీకారులను ప్రోత్సహించడానికి 'ఐదు వేలు' అనే అచ్చొచ్చిన నంబర్ ఒకటి ఉంది. పాతిక, ముప్పై ఏళ్ల క్రితం మొదలైన 'ఐదు వేల రూపాయల' అవార్డు/బహుమతి తెలుగు సాహితీజాతికి లక్ష్మణరేఖ. నేటికీ, 2024లో కూడా, 'చార్జీలతో కలిపి 5000 రూపాయల' అవార్డు ప్రకటిస్తే అదే పదివేలనుకుని భార్యాపిల్లలను వెంటబెట్టుకువెళ్లే దుఃస్థితి తెలుగు రచయితది. తెలుగు నేలన ఎక్కడ పట్టినా నేటికీ 'మొదటి బహుమతి 5 వేలు, రెండవ బహుమతి 3 వేలు, మూడవ బహుమతి వేయి రూపాయల' దిక్కుమాలిన కథాపోటీలు. వాటికి రాసే సీనియర్ రచయితలు! సాహితీ అకాడెమీ పురస్కార గ్రహీతలు! వెయ్యి రూపాయల లిస్ట్‌లో వీరి పేర్లు! రూపాయి ఊసెత్తక తలపాగా, ముఖం తుడవను పనికిరాని శాలువాతో ఇచ్చే అవార్డులు కొల్ల. వీటికి తోడు 116 డాలర్లు మొహానకొట్టే ఎన్ .ఆర్.ఐ వితరణశీలత ఏమని చెప్పుట?ఇంటికి చెద పట్టిందని ఫోన్ చేస్తే ఐదు వేలకు తక్కువగా ఎవరూ రావడం లేదు. గంట కార్పెంటర్ పని చేస్తే రెండు వేలు నిలబెట్టి వసూలు చేస్తాడు. ప్లంబర్ వచ్చి వాష్‌బేసిన్ వైపు చూడాలంటే కనీస వెల వెయ్యి. కాని తెలుగు రచయిత మాత్రం తన దశాబ్దాల తపస్సుకు 'బాబూ... ఒక్క ఐదు వేలు' అంటున్నాడు. తెలుగు సాహితీవరణంలో నిషేధించాల్సిన ఒకే ఒక నంబర్- ఐదు వేలు!140 కోట్ల భారతీయులలో పదకొండు వేల మంది వంద రూపాయలు ఇస్తే పదకొండు లక్షలు అవుతాయి. అది మన జ్ఞానపీట్‌అ వార్డు నగదు బహుమతి! 9 కోట్ల తెలుగువారిలో వెయ్యి మంది వంద రూపాయలు ఇస్తే లక్ష అవుతుంది. అది సాహిత్య అకాడెమీ నగదు బహుమతి. జీవితంలో ఒకసారి పొందే వీటి నగదులే ఇలా ఉంటే ఐదు వేల అవార్డుకు వంకలేల అంటారా? ఆ అత్యున్నత అంకెతో అత్యల్పంగా బతికేద్దాం!

# మోడీ, అమిత్‌షాకు సంకేతాలు పంపించిన జగన్?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఒకరకంగా ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా మాత్రం తమజోలికి రావొద్దన్న సంకేతాలను బీజేపీకి పంపించారు. సమావేశం పెట్టడానికి ముఖ్య ఉద్దేశం మాత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమపై దాడులు చేస్తున్నాయనే విషయాన్ని జాతీయస్థాయికి తీసుకువెళ్లాలని. అయితే ఈ విషయాన్ని పైపైన వెల్లడించి బీజేపీకి మద్దతుగా ఉంటామనే విషయాన్ని మాత్రం నేరుగా చెప్పేశారు.

**టీడీపీకి ఒకటే ఎక్కువ :** వైసీపీకి రాజ్యసభలో పదకొండు మంది సభ్యుల బలం ఉందని, బీజేపీ ఇప్పటికైనా తమపైనే ఆధారపడాల్సి ఉంటుందని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. తెలుగుదేశం పార్టీకి ఒక్క రాజ్యసభ సభ్యుడు కూడా లేదని, మొత్తం ఆ పార్టీకి ఉన్న ఎంపీలతో పోలిస్తే తెలుగుదేశం పార్టీకి ఒక ఎంపీనే ఎక్కువ అని చెప్పారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు కూడా చెప్పిన విషయాలనే పదే పదే చెబుతూ వైసీపీ రాష్ట్రానికి ఏం సాధించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు నిలదీస్తున్నారు.

**బీజేపీ నిర్ణయం ఏంటి?:** 2014-19 సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీయే కూటమిలోనే ఉన్నప్పటికీ బీజేపీతో జగన్ సన్నిహిత సంబంధాలను పెట్టుకున్నారు. ఈ సంబంధాలు కుదరడంలో విజయసాయిరెడ్డిది కీలక పాత్ర. రాష్ట్రానికి ప్రత్యేక హోదా పేరుతో ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావాలంటూ టీడీపీపై ఒత్తిడి తెచ్చారు. అయితే అప్పటికన్నా ఇప్పుడు మరింత బలహీనంగా వైసీపీ ఉంది. ఆ పార్టీకి ఉన్న 11 మంది రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి. ఇటువంటి సమయంలో తమ మద్దతు బీజేపీకి ఉంటుందని సంకేతాలు పంపించడం జాతీయ రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. మోడీ, అమిత్‌షాకు జగన్ సంకేతాలు పంపించారని, ఈ విషయంలో బీజేపీ నాయకత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుంది? ఆ నిర్ణయానికి తెలుగుదేశం పార్టీ ప్రభావితమవుతుందా? అనేది మాత్రం భవిష్యత్తులోనే తేలనుంది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కు కృషి చేద్దాం - డి.బి.ఆర్.సి

రాయల్ జర్నలిజం ప్రతినిది ( బాపట్ల ) జూన్ 12 : అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ కాలనీలో తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి బి ఆర్సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ వీధిగా బడిలో చేర్పించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ వలన చిన్న వయస్సులో పిల్లల ఆరోగ్యం, భద్రత లేదా నైతికతకు హాని కలుగుతుందని అన్నారు. ఇటీవల కాలంలో బాల కార్మిక వ్యవస్థ కు వ్యతిరేకంగా జరుగుతున్న కృషి ఫలితంగా ఈ వ్యవస్థ లో కొన్ని మార్పులు సంభవించినప్పటికీ దళిత గిరిజనుల బిడ్డలు నేటికీ ఈ బారిన పడుతూ ఉన్న వారిలో ప్రప్రదమంగా ఉన్నారని అన్నారు. ఈ



క్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వీరి జీవితాలలో మార్పుని తీసుకువచ్చే దిశగా అనేక కార్యక్రమాలు రూపొందిస్తూ ఈ ప్రాంతంలో చిన్నారులకు ఆధార్, రేషన్ కార్డులలో స్థానం కల్పించడంతోపాటు బడి, హాస్టల్లో చేర్పించడం జరుగుతుందని ఈ ప్రాంతంలో అంబేద్కర్ బాలల విజ్ఞాన కేంద్రం (ట్యూషన్ సెంటర్) ను కూడా ఏర్పాటు చేసిందని వీటిని తల్లిదండ్రులు వినియోగించుకుని పిల్లలు బడికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ లు శ్రీలత, భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.


# కూటమి నాయకుల ఆధ్వర్యం లో అంబరాన్నంటిన సంబరాలు



రాయల్ జర్నలిజం ప్రతినిది ( బాపట్ల ) జూన్ 12 : ఆంధ్ర ప్రదేశ్ కు నాలుగవ సారి ముఖ్యమంత్రిగా నారాచంద్ర బాబు నాయుడు బుధవారం విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ ఆనందోత్సాహాల నడుమ స్థానిక రాధంబజారు సెంటరులో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్, జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, బిజెపి నాయకులు కొత్రా రామకృష్ణ ల ఆధ్వర్యం లో భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల శెట్టి ప్రకాష్ మాట్లాడుతూ... ముందుగా బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకర మహోత్సవమునకు హాజరైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నడూ కానీ విని ఎరుగని విధంగా బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక మెజార్టీతో విజయ దుందుభి మోగించి నేడు విజయవాడ లోని కేసరపల్లి లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా నూ, కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు మరికొందరు మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం చేయటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ప్రమాణ స్వీకారమహోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా ఓ పండగలా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో బిజెపి జనసేన తెలుగుదేశం కూటమి కలిసి పనిచేసి స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ కు సహకరించి నియోజవర్గ అభివృద్ధికి దోహదపడాలని నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారా శెట్టి ప్రకాష్ తో పాటు నామన శివన్నారాయణ కొత్ర రామకృష్ణ బండి శ్రీనివాసరావు మామిడాల రామాంజనేయులు గండూరి బ్రహ్మం, కొల్లాపూడి అనిల్, పాలపర్తి రాము తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇదీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బయోడేటా...

రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 12 : మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీడీఎస్ పూర్తి చేశారు. హరిత రెడ్డి ని వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి, కుమార్తె నాగ వైష్ణవి రెడ్డి అన్నారు. 2003లో కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయం ప్రస్థానం మొదలు పెట్టారు. వీరి తండ్రి మండిపల్లి నాగిరెడ్డి 1985, 89 సంవత్సరంలో రాయచోటి ఎమ్మెల్యే గా పని చేశారు. రాంప్రసాద్ రెడ్డి సోదరుడైన మండిపల్లి నారాయణరెడ్డి రెండుసార్లు 1993, 1994 లో రాయచోటి ఎమ్మెల్యేగా పనిచేశారు. రాంప్రసాద్ రెడ్డి అక్క మిన్నంరెడ్డి శ్రీలత రెడ్డి 2004లో రాయచోటి నుండి కాంగ్రెస్ పార్టీ తరుపు పోటీ చేసి ఓడిపోయారు. రాంప్రసాద్ రెడ్డి తల్లి మండిపల్లి సుశీలమ్మ చిన్నమండెం మండలం ఎంపీపీగా పనిచేశారు. రాంప్రసాద్ రెడ్డి కుటుంబ నేపథ్యం.. మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కి నలుగురు సంతానం కాగా వీరిలో ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వీరిలో కవల పిల్లలు




ఒకరు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మరొకరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి. రాంప్రసాద్ రెడ్డి టిడిపిలో చేరి ఎమ్మెల్యే టికెట్ సాధించి, ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి ని సాధించారు.

# ఘనంగా శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్ నూతన షాప్ ప్రారంభం



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లి) జూన్ 12 : మండలంలోని వేంపల్లి రోడ్డు లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా "శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్" వారి నూతన షాపు ఘనంగా ప్రారంభించబడింది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అన్ని రకాల ఆఫీసుల కు కావలసిన పుస్తకాలు, గైడ్లు, స్టడీ మెటీరియల్, స్టేషనరీ వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయని షాపు యజమాని కె. వెంకటేశ్వర్లు తెలియజేశారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కడియాల వెంకట సూర్యప్రసాద్ షాపును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో%శ్రీ % విశ్వనాథ్, డాక్టర్ షఫీ నాయక్, కావలి అంజి, రెడ్డి శేఖర్, భాస్కర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు




రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 12 : రాయచోటి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గానికి దక్కని మంత్రి పదవిని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సాధించడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరంతరం రాజకీయ పోరాటం చేసి నేడు నేరుగా మంత్రి హోదాలో శాసనసభలో అడుగుపెట్టడం ఆయన కష్టానికి, పోరాటానికి తక్కిన అదృష్ట ఫలం మంత్రి పదవి అని ఆయన చెప్పారు. రాంప్రసాద్ రెడ్డినియోజకవర్గ ఎమ్మెల్యేగా,రాష్ట్ర మంత్రిగా ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక మైన ముద్ర వేసుకుని, అభి వృద్ధితో పాటు ఎప్పటికప్పుడు స్థానిక సమస్యలను పరిష్క రిస్తూ ప్రజల మన్నన లను పొందాలని భగవంతుడిని కోరుకున్నట్లుఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవిలభించినందుకుహృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# క్యాబినెట్ మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం(లక్కిరెడ్డిపల్లి) జూన్ 12 : లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలి నందు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్న క్యాబినెట్ మంత్రి గా ఆమోదం అయిన సందర్భంగా బాణా సంచాలు కాల్చడం జరిగినది ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు డాక్టర్ షఫీ నాయక్ ఆదిమూలం రెడ్డి శేఖర్ గణేష్ రామచంద్ర వల్లూరు పెద్ద రెడ్డెప్ప రెడ్డి వసంతు కృష్ణమోహన్ రెడ్డి (కిట్టు)వేమిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి కావాలి రమణ (బుజ్జి) ఓబులేష్ ఆదిరెడ్డి శివరెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి సెలవులు..నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం



రాయల జర్నలిజం ( రామసముద్రం) జూన్ 12 : రామసముద్రం మండలంలోని అన్ని పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయి. దాదాపు 50 రోజుల అనంతరం విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ఆటా పాటలు, షికార్లతో గడిపిన విద్యార్థులు ఇక పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిందే. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు సెలవుల్లో బడిబాట నిర్వహించారు. ప్రభుత్వం కల్పించే వసతులు, బోధన, గతేడాది వచ్చిన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా బడిబాట పట్టనన్నారు. వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని బ్యానర్లు, కరపత్రాల ద్వారా ప్రభుత్వ ఉపా ధ్యాయులు, విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా జరిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్త కాలు, నోటు పుస్తకాలు,యూనిఫాంతో పాటు నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని ప్రచారం చేశారు.

# ఘోర బోటు ప్రమాదం.. 49 మంది మృతి.. 140 మంది మిస్సింగ్..!

యెమెన్ దేశంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శరణార్థులతో వెళ్తున్న ఓ బోటు సముద్రంలో ప్రమాదానికి గురి అయ్యింది. ఈ ఘటనలో 49 మంది ప్రయాణికులు మృతి చెందారు. మరో 140 మంది నీటిలో గల్లంతు అయ్యారు. ప్రమాద సమయంలో బోటులో మొత్తం 260 మంది శరణార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే అధికారులు, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. నీటిలో గల్లంతు అయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. బోటు పరిమితికి మించి ప్రయాణించడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కమలం అతివిశ్వాసం వల్లే..

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు భాజపా కార్యకర్తల అతి విశ్వాసాన్ని కళ్లకు కట్టాయని ఆర్‌ఎస్‌ఎస్ వ్యాఖ్యానించింది. వారితోపాటు నేతలంతా 'గాలి బుడగ'ను నమ్ముకుని పని చేశారని, మోదీపైనే ఆధారపడ్డారని, వీధుల్లో ప్రజల గొంతుకలను వినలేదని స్పష్టం చేసింది. ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్‌లో తాజా సంచికలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఓ వ్యాసం ప్రచురితమైంది. 'ఆర్‌ఎస్‌ఎస్.. క్షేత్ర స్థాయి పోరాట బలగం కాకపోయినప్పటికీ భాజపా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో సంఘ్ స్వయం సేవకుల సహకారం తీసుకోలేదు. అంకిత భావంతో పని చేసే పాత కార్యకర్తలను నిర్లక్ష్యం చేశారు. వారికి బదులుగా సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉన్న వారికి ప్రాధాన్యమిచ్చారు. స్వీయ ప్రకటిత కార్యకర్తలను నమ్ముకోవడంవల్లే ఇటువంటి ఫలితాలు వచ్చాయి. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన 400కుపైగా సీట్ల లక్ష్యం తమది కాదని భాజపా నేతలు, కార్యకర్తలు భావించారు. ఆయనవల్లే గెలుస్తామనే నమ్మకంతో వారు పని చేయలేదు' అని తాను రాసిన వ్యాసంలో ఆర్‌ఎస్‌ఎస్ జీవితకాల సభ్యుడు రతన్ శార్దా వ్యాఖ్యానించారు. క్షేత్ర స్థాయిలో పని చేయడంవల్ల లక్ష్యాలు సాధ్యమవుతాయిగానీ సామాజిక మాధ్యమాల్లో సెల్ఫీలద్వారా కావని పేర్కొన్నారు.'543 నియోజకవర్గాల్లో మోదీ పోటీ చేస్తున్నారన్న ప్రచారానికి కొంతే విలువ ఉంటుంది. ఇటువంటి ఆలోచన స్వీయ పరాజయానికి దారి తీస్తుంది. స్థానిక నాయకులను తక్కువ చేసి చూడటం, పార్టీ ఫిరాయించిన వారికి టికెట్లు ఇవ్వడం, బాగా పని చేసిన పార్లమెంటు సభ్యులకు టికెట్లు ఇవ్వకపోవడం వికటించింది. టికెట్లు ఇచ్చిన వారిలో 25శాతం మంది వలస నేతలే. గతంలో




హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఇలాగే 30శాతం టికెట్లను ఫిరాయింపుదారులకు ఇవ్వడంతో పార్టీ ఓటమి పాలైంది. స్థానిక అంశాలు, అభ్యర్థి గుణగణాలు ఎన్నికల్లో ముఖ్యం. ఇటువంటి అంశాల వల్ల స్థానిక కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగి ఫలితాలు సంతృప్తికరంగా రాలేదు. అనవసర రాజకీయం కూడా పార్టీని దెబ్బతీసింది. మహారాష్ట్ర ఇందుకు ఉదాహరణ. అక్కడ పార్టీలను చీల్చడం అనవసరం. భాజపా, శివసేనలకు అసెంబ్లీలో బలం ఉన్నా అజిత్ పవార్‌ను చేర్చుకోవడం తప్పిదమే. ఎన్సీపీలో అంతర్గత కలహాలవల్ల శరద్ పవార్ ఎలాగూ రెండు మూడేళ్లలో కనుమరుగయ్యేవారు. కానీ అజిత్‌ను చేర్చుకోవడంతో భాజపా కార్యకర్తలు మనస్తాపం చెందారు. ఒక్క దెబ్బతో మహారాష్ట్రలో భాజపా అన్ని పార్టీల్లాగే మారిపోయింది. ఎన్నో ఏళ్లు కష్టపడి నిర్మించుకున్న కోట కూలిపోయింది. ఆర్‌ఎస్‌ఎస్‌ను ఉగ్రవాద సంస్థ అని విమర్శించిన కాంగ్రెస్ నేతలను పార్టీలో చేర్చుకోవడం మరింత దెబ్బ తీసింది' అని శార్దా వివరించారు.

# "భారత దాడికి పాకిస్తాన్ సిద్ధంగా ఉండాలి".. పీఓకే మాజీ ప్రధాని కీలక వ్యాఖ్యలు..




న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్ రియాసి జిల్లాలో ఆదివారం టెర్రరిస్టులు దాడికి తెగబడ్డారు. యాత్రికులతో ప్రయాణిస్తున్న బస్సుపై దాడి చేశారు. ఒక్కసారిగా బస్సులోయలో పడిపోయింది. ఈ దాడిలో 09 మంది మరణించారు. ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేస్తున్న రోజునే ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నామని "ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)" లష్కరేతోయిబాకు అనుబంధంగా ఉన్న ఉగ్రసంస్థ ప్రకటించింది. ఉగ్రవాదులు 'జింగిల్ వార్‌ఫేర్'లో శిక్షణ పొంది, అడవుల్లోని గుహల్లో రోజుల తరబడి నివసిస్తూ దాడులకు పాల్పడుతున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడికి మే నెలలో జరిగిన పూంచ్ ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్ అటాక్‌కి సంబంధం ఉన్నట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే, రియాసి టెర్రర్ అటాక్‌పై పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే) మాజీ ప్రధాని రాజా ఫరూఖ్ హైదర్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైనిక చర్యకు పాల్పడవచ్చని, పాకిస్తాన్ పూర్తిగా సిద్ధంగా ఉండాలని కోరారు. ఎక్స్ వేదికగా ఒక పోస్టులో.. "రియాసి దాడిని సాకుగా చూపి ఆజాద్ కాశ్మీర్‌లో ఏదైనా భారతీయ దుస్సాహసానికి పాకిస్తాన్ పూర్తిగా సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. ఆదివారం కత్రా నుంచి శివ్ ఖోరీ మందిరానికి ప్రయాణికులతో వెళ్తున్న బస్సుపై ఉగ్రవాదులు ప్లాన్ చేసి దాడికి తెగబడ్డారు. మరోవైపు ఉగ్రవాదుల కోసం భద్రతాబలగాలు భారీ ఆపరేషన్ ప్రారంభించాయి. ఆర్మీ హెలికాప్టర్లు, డ్రోన్లతో ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు.

# ఇక రేషన్ షాప్‌లోనే పంపిణీ.. మొబైల్ డెలివరీ వ్యవస్థకు మంగళం

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో అన్ని వ్యవస్థల్లో మార్పులు చకచక చేస్తున్నారు. ఇక నుంచి రేషన్ షాపుల వద్దే రేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రేషన్ డీలర్ల కమిషన్ పెంచేందుకు కూడా సమీక్షలు చేస్తున్నారు. దీంతో పాత పద్ధతినే అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. తొలుత రాష్ట్రంలో రేషన్ షాప్‌ల వద్ద రేషన్ ఇచ్చేవారు. రేషన్ డీలర్లు కమిషన్ ప్రాతిపదికన దుకాణాలను నిర్వహించేవారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంటింటికీ రేషన్ వ్యవస్థ తీసుకొచ్చారు. రేషన్ డీలర్లకు లబ్దిదారులకు మధ్య మొబైల్ డెలివరీ యూనిట్లను నెలకొల్పారు. రేషన్ డీలర్ల నుంచి బియ్యాన్ని మొబైల్ డెలివరి యూనిట్లలో తరలించి కార్డు దారులకు పంపిణీ చేసేవారు. 2021 జనవరి 1 నుంచి గ్రామాల్లోనూ, ఫిబ్రవరి 1నుంచి పట్టణాల్లో ఇంటింటికి రేషన్ పంపిణీ చేసేందుకు వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. రేషన్ పంపిణీ కోసం మొబైల్ వాహనాలను కూడా కొనుగోలు చేసింది. శ్రీకాకుళం జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఏడాదిగా అమలు చేసి అనంతరం 2021లో రాష్ట్ర వ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించింది. అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల రావడంతో అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ పథకాన్ని నిలిపివేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు లేఖ రాశారు. దీనిపై ప్రభుత్వం సవివరంగా ఎస్ఈసీకి తిరిగి సమాధానం రాసింది. పేదలకు ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ విధి అని, ఇందులో భాగంగానే అర్హత కలిగిన పేదలందరికీ వారి ఇళ్ల వద్దే నాణ్యమైన బియ్యం అందజేసేందుకు ముందుకు అడుగులు వేస్తున్నామని ప్రభుత్వం ఆ లేఖలో పేర్కొంది. దీన్ని అనుమతించాలని కోరింది. అలాగే హైకోర్టు అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు రాజకీయ నాయకులు ఫోటోలు పెట్టకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇంటింటికీ రేషన్ పథకం అమలులోకి వచ్చింది. ఇంటింటికీ సరుకులు పంపిణీ చేయడానికి రూ.538 కోట్లతో 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనాలను కొనుగోలు చేసింది. ఒక్కో వాహనం రూ.5,81,190 ధర పడింది. ఒక్కో వాహనానికి డ్రైవర్ కమ్ సప్లైదారుడు ఒకరు, సహాయకుడు మరొకరు ఉంటారు. నిర్ణీత సమయంలో ఇళ్ల వద్దకే వాహనం వెళ్లి రేషన్ సరఫరా చేస్తున్నారు. అయితే నెట్‌వర్క్ సమస్య వల్ల ప్రతి ఇంటికి వాహనం వెళ్లటం లేదు. ఒక దగ్గర వాహనాన్ని ఆపి ఆ ప్రాంతంలోని పది ఇళ్లకు రేషన్ ఇస్తున్నారు. ఆ తరువాత మరొక ప్రాంతంలో ఆపి అక్కడ చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు రేషన్ ఇస్తారు. ఇటీవలి జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. దీంతో



గతంలోనే టీడీపీ నేతలు తాము అధికారంలోకి రాగానే రేషన్ షాపుల వద్దే రేషన్ ఇచ్చే పాత వ్యవస్థను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఇంటింటికీ రేషన్ పథకాన్ని రద్దు చేసి, పాత రేషన్ షాపుల వ్యవస్థే రానుంది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అలాగే రేషన్ డీలర్ల కమిషన్ కూడా పెంచేందుకు ప్రభుత్వం సమీక్షిస్తుంది. రేషన్ దుకాణాలు, మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం మాత్రమే ప్రస్తుతం పంపిణీ చేస్తున్నారు. ఏపీలో ప్రస్తుతం 2రుపాయలకు సరఫరా చేస్తోన్న బియ్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం కిలోకు రూ.39 ఖర్చు చేస్తోంది. చాలామంది కార్డు దారులు ఈ బియ్యాన్ని రేషన్ వాహనాలకే విక్రయించేస్తున్నారు. వాటిని రీ సైక్లింగ్ చేయడం, ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేస్తున్న నేపథ్యంలో బియ్యం స్థానంలో నగదు పంపిణీ చేయాలనే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. చౌకధరల వస్తువుల పంపిణీ వ్యవస్థలో వేల కోట్ల రుపాయలు అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. మొబైల్ డెలివరీ వ్యవస్థను ప్రవేశపెట్టిన తర్వాత రేషన్ డీలర్లు, ఎండియు యూనిట్లు సిండికేట్‌గా మారిపోయి రాష్ట్ర వ్యాప్తంగా దందాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కార్డు దారులు రేషన్ తీసుకోడానికి ప్రతినెల 15వ తేదీ వరకు అనుమతించే వారు. ప్రస్తుతం నెలలో కేవలం ఒక్క రోజు మాత్రమే అయా ప్రాంతాల్లో బియ్యం పంపిణీ జరుగుతోంది. వాహనం వచ్చిన సమయంలో కార్డుదారుడు లేకపోయినా, వరుసగా మూడు నెలలు బియ్యం తీసుకోకపోయిన కార్డులను రద్దు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పౌరసరఫరాల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలోని పోర్టుల నుంచి విదేశాలకు అక్రమంగా జరుగుతున్న బియ్యం రవాణాపై ఇప్పటికే పూర్తి సమాచారాన్ని విజిలెన్స్ నివేదికలు ప్రభుత్వానికి చేరాయి.

# చైనా కవ్వింపులకు భారత్ గట్టి సమాధానం.. టిబెట్‌లోని 30 ప్రదేశాలకు పేర్లు మార్చనున్న భారత్..

న్యూఢిల్లీ : డ్రాగన్ కంట్రీ చైనాకు భారత్ గట్టి సమాధానం ఇస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ తమదే అని పదేపదే భావించే చైనా, ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల పేర్లను మార్చడం పరిపాటిగా మారింది. అయితే, దెబ్బకుదెబ్బగా భారత్ కూడా టిబెట్‌లోని 30 ప్రాంతాలకు పేర్లు మార్చాలని భావిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేబినెట్ టిబెట్ ప్రాంతంలోని 30 ప్రాంతాలకు పేరు మార్చాలనే నిర్ణయానికి ఆమోదం తెలిపినట్లు సమాచారం. చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయాలనే భారత్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్ పెట్టాలనుకుంటున్న ఈ పేర్లు చారిత్రక పరిశోధన, టిబెట్ ప్రాంతానికి సంబంధించిన సంబంధాల ఆధారంగా భారత సైన్యం ద్వారా ప్రచురించబడుతుంది. వాస్తవ నియంత్రణ రేఖ వెంట వారి మ్యాప్‌లలో అప్డేట్ చేస్తారు. చైనాలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని మొత్తం 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, 4 నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గము ఈ జాబితాలో ఉన్నాయి. చైనా గతంలో 2017 నుంచి అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు పేర్లు పెట్టింది. ఆ సమయంలో భారత్ తమ తీవ్ర నిరసన తెలిపింది. అరుణాచల్ భారత్‌లో అవిభాజ్యం భాగమని చెప్పింది. టిబెట్ ప్రాంతాన్ని చైనా బలవంతంగా ఆక్రమించిన తర్వాత, భారత్ ఈ భూభాగాన్ని చైనాలో అంతర్భాగంగా అంగీకరించింది. అయితే, ఇప్పుడు మోడీ ప్రభుత్వం మాత్రం చైనా పేర్లు మార్చే విధానంలో దూకుడుకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మే 5, 2020లో పాంగాంగ్‌త్సో సరస్సు, గాల్వాన్ ఘర్షణల తర్వాత ఇరు




దేశాల మధ్య సరిహద్దులు ఉద్రిక్తంగా ఉన్నాయి. ఇరు పక్షాలు ఈ సైనిక ప్రతిష్టంభనను తగ్గించేందుకు 21 సార్లు చర్చించాయి. భారత్ టిబెట్‌లోని పలు ప్రాంతాలకు పేర్లు పెట్టడం ద్వారా ఆ ప్రాంతాలను క్లెయిమ్ చేసే లక్ష్యాన్ని నొక్కిచెప్పనుంది. ఇటు భారత్ సరిహద్దుల్లో, అటు దక్షిణ చైనా సముద్రంలో చైనా దుందుడుకు వైఖరి తర్వాత భారత్ ఈ నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. దీని ద్వారా చైనాకు గట్టి సందేశం ఇవ్వాలని భావిస్తోంది. జూన్ 11న విదేశాంగ శాఖ మంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన ఎస్ జైశంకర్ చైనా మరియు పాకిస్థాన్‌లకు సంబంధించిన సమస్యలపై భారతదేశం యొక్క బలమైన వైఖరిని పునరుద్ఘాటించారు. సరిహద్దు సమస్యలు, సీమాంతర ఉగ్రవాదం రెండింటినీ భారత్ దృఢంగా పరిష్కరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ధరల మంట !



రాజమహేంద్రవరం :కూరగాయలు, ఇతర వంట సరుకుల ధరలు సామాన్యుని వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. 'ఏం కొనేటట్టు లేదు.., ఏం తినేటట్టు లేదు' అన్నట్లుగా ప్రస్తుతం పరిస్థితి ఉంది. రిటైల్ మార్కెట్లో వారం రోజుల్లో కూరగాయల ధరలు భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొన్ని ధరలు రెండు, మూడు రెట్లు కూడా పెరిగాయి. ఆకుకూరల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కూరగాయలు కొనే బదులు చికెన్ కొందామనుకుంటే ఆ అవకాశమూ కనిపించడం లేదు. కిలో చికెన్ రూ.250 పలుకుతుండడంతో జనం ఎటూ పాలుపోలేని స్థితిలో ఉన్నారు. వారం క్రితం వరకూ టమాట కిలో రూ.20 ఉండగా, ప్రస్తుతం ఇది మూడింతలు పెరిగి రూ.60కు చేరింది. పచ్చిమిర్చిని ముట్టుకుంటే రేటు ఘాటు పుట్టిస్తోంది. వారం రోజుల క్రితం కిలో రూ.60 ఉండగా, ప్రస్తుతం రూ.100కు చేరింది. కేజీ ఉల్లి ధర గత వారం రూ.25 ఉండగా, ప్రస్తుతం రూ.50కు చేరుకుంది. కేజీ చిక్కుళ్లు ధర గత వారంలో రూ.40 ఉండగా, ప్రస్తుతం రూ.120కు చేరింది. క్యాప్సికమ్ కేజీ రూ.60 నుంచి రూ.100కు పెరిగింది. బీరకాయ ధర గత వారం రూ.60 ఉండగా, ప్రస్తుతం రూ.80కు చేరింది. అన్ని రకాల ఆకుకూరలు రూ.10కు మూడు కట్టలు ఇచ్చేవారు. ప్రస్తుతం రెండు కట్టలు మాత్రమే ఇస్తున్నారు. రూ.10కు దొరికే కొత్తిమీర కట్ట ఇప్పుడు రూ.40కు చేరింది. అల్లం ధర సామాన్యునికి అందనంత ఎత్తుకు చేరింది. పది రోజుల క్రితం కేజీ అల్లం రూ.80కు దొరికేది. ప్రస్తుతం రూ.280కి చేరింది. దీంతో, అల్లం కొనుగోలును సామాన్యులు ఆపేశారు.

**కిరాణా సరుకుల ధరలూ రెండింతలు పెంపు**

పలు కిరాణా సరుకుల ధరలు సైతం సామాన్యుడికి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. నిత్యం వంట గదిలో ఉండాల్సిన వస్తువుల ధరలు అందనంత దూరం ఉన్నాయి. నెల రోజుల క్రితం వంద గ్రాముల జీలకర్ర ధర రూ.40 ఉండగా, ఇప్పుడు రూ.68కు చేరింది. వెల్లుల్లి కేజీ రూ.90 ఉండగా, ప్రస్తుతం రూ.150 ఉంది. పప్పు దినుసుల ధరలు కూడా కేజీకి రూ.20 నుంచి రూ.40 వరకూ పెరిగాయి.

**అకాల వర్షాల వల్ల తగ్గిన ఉత్పత్తి**

అకాల వర్షాలతో పంటలకు నష్టం కలగడం వల్లే కూరగాయలు, ఆకుకూరల ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలతో పలు పంటలు దెబ్బతిని ఉత్పత్తి భారీగా తగ్గిపోయింది. దీంతో, పంట కొరత ఏర్పడంతో రేట్లు అమాంతం పెరిగాయని కూరగాయల విక్రయదారులు చెబుతున్నారు. ఎండలు తగ్గడంతో ఇప్పుడిప్పుడే వేసిన కూరగాయల పంటలు ఇంకా చేతికి రాలేదు. మరో 20 రోజుల్లో ఈ పంటలు చేతికందే అవకాశం ఉంది.

# హజ్ యాత్ర అంటే ఏంటి? ఇది ముస్లింలకు ఎందుకంత ముఖ్యమైనది

అమరావతి : ఇస్లాం ఐదు మూల స్తంభాలలో మక్కా ఒకటి. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు. ఇస్లాం మతం ప్రకారం ఉన్న ఐదు బాధ్యతల్లో హజ్ యాత్ర ఒకటి. అందుకే ఈ పవిత్రమైన యాత్ర చేపట్టేందుకు ఎన్నో ఏళ్లు ఎదురుచూస్తారు. ఈ యాత్ర చేపట్టిన వాళ్ళు పూర్తిగా జీవితకాలం ఆధ్యాత్మిక భావనలో మునిగిపోతారు. దేవుని క్షమాపణ కోరుకుంటూ గత పాపాలను తొలగించడం అని కోరుకునే అవకాశం హజ్ యాత్ర ద్వారా దక్కుతుంది.

**హజ్ యాత్ర అంటే ఏమిటి? :** హజ్ అనేది సౌదీ అరేబియాలోని మక్కాకు చెందిన వార్షిక ఇస్లామిక్ తీర్థయాత్ర. ప్రతి ముస్లిం వ్యక్తి ఇది జీవితకాలంలో ఒకసారైనా చేయాల్సి ఉంటుంది .కొంతమంది ముస్లింలు ఒకటి కంటే ఎక్కువ సార్లు కూడా ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా, శారీరకంగా ధృడంగా ఉన్న వాళ్ళు హజ్ యాత్ర చేస్తారు. విశ్వాసం, ప్రార్థన, క్షమాపణ, ఉపవాసం ప్రాముఖ్యతను యాత్ర తెలియజేస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 12వ నెలలో ఈ యాత్ర చేపడతారు. ఐదు రోజుల పాటు సాగుతుంది. బక్రీద్ పండుగతో హజ్ యాత్ర ముగుస్తుంది.

**ముస్లింలకు హజ్ యాత్ర ఎందుకు ముఖ్యమైనది? :** హజ్ చేయడం అనేది మతపరమైన బాధ్యతను సంపూర్తిగా నెరవేర్చినట్లు అర్థం. చాలామందికి జీవితకాలంలో లోతైన ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇస్తుంది .గత పాపాలను క్షమించమని కోరుకుంటూ భగవంతుడని దర్శించుకుని దేవుడికి దగ్గరగా ఉండేందుకు, ప్రవక్తల అడుగుజాడల్లో నడిచేందుకు ఇది ఒక అవకాశంగా పరిగణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులను ఒక్కటికి చేర్చే ఏకైక ప్రదేశం ఇది. ఐక్యత, అనుబంధం, వినయం, సమానత్వం అనే భావాన్ని హజ్ యాత్ర కలిగిస్తుంది. చాలామంది యాత్రికులు హజ్ యాత్ర చేయాలనే ఆశతో సంవత్సరాలుగా ప్రార్థిస్తూ, డబ్బు కూడబెట్టుకుంటారు. ఈ యాత్రకు బయలుదేరడానికి అనుమతి కోసం ఎదురుచూస్తారు. ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉన్న ముస్లింలు జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలనేది ఇస్లాం మత విశ్వాసంగా చెప్తారు.

**అహ్రాం అంటే ఏంటి? :** ఇస్లాం ప్రకారం ఇబ్రహీం ప్రవక్త హజ్ యాత్రకు పిలుపునిచ్చారని చెబుతారు. అనేక దేశాల నుంచి ముస్లింలు హజ్ యాత్ర కోసం మక్కాకు తరలి వస్తారు. మక్కాలోకి ప్రవేశించే ముందు ముస్లింలు తమ శరీరాన్ని శుభ్రపరుచుకోవాలి. తెల్లని దుస్తులను మాత్రమే ధరించడం ఇక్కడ ఆచారం. దీన్నే అహ్రాం అంటారు. ఈ తెల్లని వస్త్రాన్ని కుట్టరు. మహిళలు అహ్రాం ధరించాల్సిన అవసరం లేదు. తెల్లని సంప్రదాయ దుస్తులు ధరించి తలకు హిజాబ్ చుట్టుకుంటారు.


**హజ్ యాత్ర సాగేది ఇలా..:** మక్కాకి చేరుకున్న తర్వాత ఉమ్రా అనే ఆధ్యాత్మిక యాత్ర చేపడతారు. ఇది హజ్ యాత్రలో



తప్పనిసరి కాకపోయినా కొంతమంది చేస్తారు. అక్కడ ఉన్న కాబా చుట్టూ ప్రదక్షిణలు చేయడం, దాన్ని ముట్టుకోవడం, ప్రార్థనలు చేయడం చేస్తారు. తాము చేసిన పాపాలను క్షమించమని వేడుకుంటారు. ఈ ఆచారాన్ని 'తవాఫ్' అంటారు. మక్కాలోని కాబా చుట్టూ అపసవ్య దిశలో ఏడుసార్లు ప్రదక్షిణలు చేస్తారు. కాబాను పూజించరు. క్యూబ్ ఆకారపు నిర్మాణాన్ని వారు దేవుని స్వరూపంగా భావిస్తారు. ఉమ్రా యాత్ర తర్వాత మీనా పట్టణానికి వెళ్తారు. ఇది మక్కాకు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడి నుంచి హజ్ యాత్రికులు అరాఫత్ మైదానం చేరుకుంటారు. అక్కడే నిలబడి తమ పాపాలను క్షమించమని వేడుకుంటూ అల్లాను ప్రార్థిస్తారు. తర్వాత జమారత్ పిల్లర్ దగ్గరకు వెళ్లి సైతాను రాళ్లతో కొడతారు. మేక లేదా గొర్రెను ఈ ప్రాంతంలో బలిస్తారు. మగవారు గుండు చేయించుకుంటే, ఆడవాళ్లు కొంత జుట్టును సమర్పిస్తారు. అనంతరం మళ్ళీ మక్కాకు చేరుకుని బక్రీద్ జరుపుకుంటారు. ఈ పండుగతో హజ్ యాత్ర ముగుస్తుంది.

**ఈద్ ఉల్ అదా :** ఈద్ ఉల్ అదాను బక్రీద్ అంటారు. ముస్లింల జరుపుకునే అత్యంత పవిత్రమైన ముఖ్యమైన పండుగలలో ఇదీ ఒకటి. ప్రవర్త ఇబ్రహీం అల్లా ఆజ్ఞ మేరకు తన కుమారుడైన ఇస్మాయిల్ ని బలి ఇచ్చేందుకు సిద్ధపడతాడు. కానీ దేవుడు తనని ఆపి ఒక గొర్రెను బలి ఇవ్వమని చెప్తారు. అందుకే బక్రీద్ రోజున ముస్లింలు మేకలు, గొర్రెలను బలి ఇస్తారు. తాజా మాంసాన్ని అందరికీ పంచి పెడుతూ పండుగ వేడుక చేసుకుంటారు. ఈద్-ఉల్ అదా దుల్హ హిజ్జా 10 వ రోజున వస్తుంది. ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఇది 12వ నెల. బక్రీదు రోజు ముస్లింలందరూ ప్రార్థనలు చేసేందుకు మసీదులకు వెళ్తారు. దీన్ని సలాత్ అల్ ఈద్ అంటారు. అనంతరం జంతుబలి చేస్తారు. మాంసాన్ని అందరికీ పంచిపెడుతూ సమాజంలోని పేదల పట్ల తమ దాతృత్వాన్ని చాటుకుంటారు. అందుకే దీనిని బక్రీద్ అంటారు. దీని అర్థం బలి విందు. ఈ ఏడాది బక్రీద్ జూన్ 15 లేదా 16న జరుపుకోనున్నారు.

# చంద్రబాబు టీమ్ ఇదే.. కొత్త మంత్రుల వివరాలు ఇలా..



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణం చేశారు.కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో అట్టహాసంగా ఈ వేడుక జరిగింది. వీరిద్దరితో పాటు మరో 23 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో తెదేపా నుంచి 20 మంది ఉండగా.. జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరు చొప్పున ఉన్నారు. సగానికిపైగా కొత్తవారికే అవకాశం దక్కింది. ముగ్గురు మహిళలకు చోటు కల్పించారు. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్య సామాజికవర్గం నుంచి ఒకరికి అవకాశం ఇచ్చారు. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు దక్కాయి.

**కొత్త మంత్రుల వివరాలివే..**

## పేరు: కొణిదెల పవన్ కల్యాణ్ (జనసేన)

నియోజకవర్గం: పిఠాపురం (కాకినాడ జిల్లా)
వయసు: 56 ఏళ్లు
విద్యార్హత: ఇంటర్మీడియట్

రాజకీయ అనుభవం: సినీ నటుడిగా 1996లో తెరంగేట్రం చేసిన పవన్ కల్యాణ్ పవర్‌స్టార్ ఇమేజ్‌తో పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చారు. సోదరుడు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ (సీఎంపీఎఫ్) ట్రస్ట్ ద్వారా సేవలందించారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనంతో బయటకు వచ్చి.. 2014లో జనసేన పార్టీని స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండి.. భాజపా, తెదేపాకు మద్దతు పలికి కూటమి అధికారంలోకి రావడంలో కీలకంగా వ్యవహరించారు. 2019లో బీఎస్పీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో భీమవరం, గాజువాకలో పోటీ చేసి రెండుచోట్లా ఓటమి పాలైన వెనకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడి పోరాడారు. ఆ తర్వాత వైకాపా హయాంలో జరిగిన అరాచకాలు, జగన్ పరిపాలనా వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ఎండగట్టిన పవన్.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఏకైక అజెండాతో కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో రాజమహేంద్రవరం జైలులో ఆయన్ను కలుసుకొని బయటకు వచ్చిన పవన్.. క్లిష్టపరిస్థితుల్లో తెదేపాతో పొత్తు పెట్టుకుంటున్నట్లు ప్రకటించి అండగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలన్నింటిలోనూ జనసేనకు రికార్డు విజయాన్ని అందించారు.

వ్యక్తిగత వివరాలు: సోదరులు - చిరంజీవి, నాగబాబుబీ భార్య - అన్నా లెజినోవాబీ పిల్లలు - అకీరా నందన్, ఆద్య, మార్క్ శంకర్ పవనోవిచ్, పొలెనా అంజనా పవనోవా

## పేరు: నారా లోకేశ్ (తెదేపా)

నియోజకవర్గం: మంగళగిరి (గుంటూరు జిల్లా)
వయసు: 41 ఏళ్లు
విద్యార్హత: స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ

రాజకీయ అనుభవం: తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన లోకేశ్ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై.. చంద్రబాబు మంత్రివర్గంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. ఏపీలో ఐటీ కంపెనీల స్థాపనకు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2023 జనవరిలో యువగళం పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 4వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలు విన్నారు. పార్టీ బలోపేతానికి పని చేశారు. తాజా ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 91వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.

వ్యక్తిగత వివరాలు: తండ్రి - నారా చంద్రబాబు నాయుడుబీ తల్లి - భువనేశ్వరి (హెరిటేజ్ సంస్థ ఎండీ)బీ భార్య - బ్రాహ్మణి (హెరిటేజ్ డైరెక్టర్)బీ కుమారుడు - దేవాన్ష్

## పేరు: కింజరాపు అచ్చెన్నాయుడు (తెదేపా)

నియోజకవర్గం: టెక్కలి (శ్రీకాకుళం జిల్లా)
వయసు: 54 ఏళ్లు
విద్యార్హత: డిగ్రీ (బీఎస్సీ)

రాజకీయ అనుభవం: 1995లో హరిశ్చంద్రపురం ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన అచ్చెన్నాయుడు 1999, 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. 2009 నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో టెక్కలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో అదే సీటు నుంచి గెలుపొంది ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో గెలిచినప్పటికీ పార్టీ అధికారం కోల్పోవడంతో శాసనసభాపక్ష ఉపనేతగా వ్యవహరించారు. 2021లో పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. తాజా ఎన్నికల్లో 34వేల పైచీలుకు ఓట్లతో గెలుపొందారు.

వ్యక్తిగత వివరాలు: సోదరుడు - దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు (మాజీ మంత్రి)బీ భార్య- విజయ మాధవిబీ కుమారులు - కృష్ణమోహన్ నాయుడు, తనూజ్

## పేరు: కొల్లు రవీంద్ర (తెదేపా)

నియోజకవర్గం: మచిలీపట్నం (కృష్ణా జిల్లా)
వయసు: 51 ఏళ్లు
విద్యార్హత: బీఏ, ఎల్ఎల్‌బీ

రాజకీయ అనుభవం: ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన దివంగత నేత ఎన్.నరసింహారావు అల్లుడైన రవీంద్ర ఆయన వారసునిగా 2005లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడిగా, 2007లో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2015 నుంచి కొల్లు ఫౌండేషన్ ద్వారా సేవాకార్యక్రమాలు, అన్న క్యాంటీన్ల ద్వారా అన్నదానం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, పార్టీ బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్‌గా, బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014లో చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో ఓటమిపాలైనా.. తాజాగా మచిలీపట్నం నుంచి భారీ మెజార్టీతో గెలిచారు.

వ్యక్తిగత వివరాలు: భార్య- నీలిమబీ కుమారులు- పునీత్ చంద్ర, నవీన్

## పేరు: నాదెండ్ల మనోహర్ (జనసేన)

నియోజకవర్గం: తెనాలి (గుంటూరు జిల్లా)
వయసు: 60 ఏళ్లు
విద్యార్హత: ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ

రాజకీయ అనుభవం: 2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్‌గా ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు.

వ్యక్తిగత వివరాలు: తండ్రి- నాదెండ్ల భాస్కరరావు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం)బీ భార్య - మనోహరంబీ కుమారులు- మిథుల్, లలిత్

## పేరు: డాక్టర్ పొంగూరు నారాయణ (తెదేపా)

నియోజకవర్గం: నెల్లూరు నగరం (నెల్లూరు జిల్లా)
వయసు: 68 ఏళ్లు
విద్యార్హత: ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ, 1977లో స్టాటిస్టిక్స్‌లో బంగారు పతకం సాధించారు.

రాజకీయ అనుభవం: ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థను ఏర్పాటుచేసిన విద్యావేత్త నారాయణ.. నెల్లూరులోని వి.ఆర్ కాలేజీలో పార్ట్ టైం లెక్చరర్‌గా పనిచేశారు. 1979లో ఓ చిన్న అద్దె గదిలో నారాయణ ట్యూషన్ సెంటర్‌ను మొదలుపెట్టారు. అదే నారాయణ విద్యాసంస్థలుగా 14 రాష్ట్రాల్లో 4 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యను అందిస్తోంది. 1998లో చంద్రబాబుతో పరిచయం డాక్టర్ నారాయణను రాజకీయాల వైపు తిప్పింది. తొలుత టీడీపీ సర్వే విభాగానికి పనిచేసి.. క్రమంగా క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో చంద్రబాబు హయాంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, అర్బన్ హౌసింగ్ శాఖల మంత్రిగా చేశారు. నెల్లూరు నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో రోజుకు దాదాపు 13 వందల మంది నిరుపేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు.

## పేరు: అనిత వంగలపూడి (తెదేపా)

నియోజకవర్గం: పాయకరావుపేట (విశాఖపట్నం)
వయసు: 45 ఏళ్లు
విద్యార్హత: ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ ఆఫ్ ఆర్ట్స్ లిటరేచర్, అంబేడ్కర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్

రాజకీయ అనుభవం: ఉమ్మడి విశాఖ జిల్లా రాజవరంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూనే అనిత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో తొలిసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఎన్నికల్లో కొవ్వూరు నుంచి ఓటమిపాలైన తర్వాత ఏపీ తెదేపా మహిళా విభాగం అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుతం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఉన్నారు. తాజా ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి మరోసారి గెలుపొంది.. ఇప్పుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

## పేరు: నిమ్మల రామానాయుడు (తెదేపా)

నియోజకవర్గం: పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా)
వయసు: 55 ఏళ్లు
విద్యార్హత: ఎంఏ, ఎంఫిల్, పీహెచ్‌డీ

రాజకీయ అనుభవం: జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రామానాయుడు.. పాలకొల్లును తెదేపాకు కంచుకోటగా మార్చారు. తెలుగుదేశం పార్టీ తరఫున వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో రాష్ట్రంలో వైకాపాకు అత్యధిక స్థానాలు దక్కినప్పటికీ నిమ్మల 17వేల మెజార్టీతో విజయం సాధించారు. తాజా ఎన్నికల్లోనూ నియోజకవర్గంలో 70 శాతం మంది ఓటింగ్ సాధించి.. జిల్లాలోనే అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతగా గుర్తింపు పొందారు.

వ్యక్తిగత వివరాలు: వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన రామానాయుడు కొంతకాలం నరసాపురం వైఎన్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు.

## పేరు: పయ్యావుల కేశవ్ (తెదేపా)

నియోజకవర్గం: ఉరవకొండ (అనంతపురం)

రాజకీయ అనుభవం: పయ్యావుల కేశవ్ దాదాపు 30 ఏళ్ల కిందట రాజకీయ అరంగేట్రం చేశారు. 1994లో ఎన్టీఆర్ పిలుపుతో ఉరవకొండ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1994, 2004, 2009, 2019లో ఎమ్మెల్యేగా పని చేశారు. 2015 నుంచి 2019 వరకు స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా పని చేశారు. ఇప్పుడు ఐదోసారి తెదేపా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఫ్యాన్ గాలిని తట్టుకొని ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయనకు తెదేపా అధినేత ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్నా, ఇప్పటివరకూ మంత్రిగా అవకాశం రాలేదు. ఎట్టకేలకు మొదటిసారిగా మంత్రి బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## పేరు: గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా)

నియోజకవర్గం: సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)
వయసు: 51
విద్యార్హత: బీఎస్సీ

రాజకీయ అనుభవం: రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన సంధ్యా రాణి.. తొలుత ఉపాధ్యాయురాలిగా పని చేశారు. తండ్రి జన్ని ముత్యాలు స్ఫూర్తితో పాతికేళ్లకే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1999లో కాంగ్రెస్ తరఫున సాలూరు నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల తర్వాత హస్తాన్ని వీడి తెదేపాలో చేరారు. 2009 అసెంబ్లీ, 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓటమి తప్పలేదు. 2015లో తెదేపా నుంచి శాసనమండలికి ఎన్నికయ్యారు. 2020లో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈసారి సాలూరు నియోజకవర్గంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరపై భారీ విజయం సాధిం చారు.

## పేరు: అనగాని సత్యప్రసాద్ (తెదేపా)

నియోజకవర్గం: రేపల్లె (బాపట్ల జిల్లా)
వయసు: 52
విద్యార్హత: డిగ్రీ

రాజకీయ అనుభవం: 2009లో తెదేపాలో చేరి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆ ఎన్నికల్లో రేపల్లె నుంచి పోటీ చేసి మోపిదేవి వెంకట రమణ చేతిలో ఓడిపోయారు. 2014, 2019లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి మోపిదేవిని ఓడించారు. తాజా ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలిచి.. ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం పొందారు.

## డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (తెదేపా)

నియోజకవర్గం: కొండపి (ప్రకాశం జిల్లా)
వయసు: 54
విద్యార్హత: ఎంబీబీఎస్

రాజకీయ అనుభవం: కొండపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యునిగా పనిచేసిన వీరాంజనేయస్వామి.. దామచర్ల ఆంజనేయులు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో తొలిసారి కొండపి స్థానం నుంచి విజయం సాధించారు. అదే నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు గెలిచారు. 2014-19 మధ్య టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడిగా పనిచేశారు. 2019-24 వరకు తెలుగుదేశం శాసన సభాపక్షానికి విప్‌గా వ్యవహరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శిగానూ పనిచేశారు.

## పేరు: గొట్టిపాటి రవికుమార్ (తెదేపా)

నియోజకవర్గం: అద్దంకి (బాపట్ల జిల్లా)
వయసు: 48
విద్యార్హత: ఇంజినీరింగ్

రాజకీయ అనుభవం: గ్రానైట్ వ్యాపారి అయిన గొట్టిపాటి 2004లో ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దవ్వడంతో అద్దంకికి మారి అక్కడి నుంచి విజయం సాధించారు. 2014లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. 2016లో తెదేపాలో చేరి 2019, 2024 ఎన్నికల్లో గెలిచారు. వైకాపా హయాంలో తీవ్రంగా ఇబ్బంది పడిన వారిలో గొట్టిపాటి రవి ఒకరు. ఆయన వ్యాపారాల్ని గత ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసింది. ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కడంతో తొలిసారి మంత్రి అవుతున్నారు.

## పేరు: కందుల దుర్గేశ్ (జనసేన)

నియోజకవర్గం: నిడదవోలు

రాజకీయ అనుభవం: కాంగ్రెస్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన దుర్గేశ్... వివిధ హోదాల్లో పనిచేసి ఎమ్మెల్సీ అయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం లోక్‌సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. 2018 ఆగస్టు 30న జనసేనలో చేరిన దుర్గేశ్.. 2019 శాసనసభ ఎన్నికల్లో రాజమహేంద్రవరం గ్రామీణం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో నిడదవోలు నుంచి నెగ్గి మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకున్నారు.

## పేరు: బీసీ జనార్దనరెడ్డి (తెదేపా)

నియోజకవర్గం: బనగానపల్లి (నంద్యాల జిల్లా)
వయసు: 55
విద్యార్హత: 8వ తరగతి

రాజకీయ అనుభవం: 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో ఓటమిపాలైన ఆయన.. తాజా ఎన్నికల్లో బనగానపల్లి నుంచి 25వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

వ్యక్తిగత వివరాలు: భార్య - ఇందిరమ్మబీ సంతానం- కుమారుడు, ఇద్దరు కుమార్తెలు

## పేరు: టీజీ భరత్ (తెదేపా)

నియోజకవర్గం: కర్నూలు (కర్నూలు జిల్లా)
వయసు: 48
విద్యార్హత: యూకేలో ఎంబీఏ

రాజకీయ అనుభవం: తండ్రి టీజీ వెంకటేశ్ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన భరత్ 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. అయినా నిరాశ చెందక పట్టుదలతో నిరంతరం జనంలో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ముందుకు సాగారు. తాజా ఎన్నికల్లో గెలిచి తొలిసారి శాసనసభలో అడుగుపెడుతున్నారు.

వ్యక్తిగత వివరాలు: తల్లిదండ్రులు- టీజీ వెంకటేశ్ (మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు), స్వరాజ్యలక్ష్మిబీ భార్య- శిల్పబీ సంతానం- కుమార్తె, కుమారుడు

## పేరు: ఎస్. సవిత (తెదేపా)

నియోజకవర్గం: పెనుకొండ (శ్రీసత్యసాయి జిల్లా)

రాజకీయ అనుభవం: సవిత తండ్రి ఎస్ రామచంద్రారెడ్డి అప్పట్లో ఎంపీగా, మంత్రిగా పనిచేశారు. ఆయన వారసురాలిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సవిత తాజా ఎన్నికల్లో తొలిసారి పోటీ చేశారు. వైకాపా ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషశ్రీచరణ్‌పై 33 వేల మెజార్టీతో విజయం సాధించారు. తండ్రి పేరుతో ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2017-19 వరకు రాష్ట్ర కురుబ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. పెనుకొండ పట్టణంలో కొన్నేళ్లుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తూ రూ.5 భోజనం అందిస్తున్నారు. నాలుగేళ్ల నుంచి మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో కురుబ సామాజికవర్గం నుంచి సవిత ఒక్కరే ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## పేరు: వాసంశెట్టి సుభాష్ (తెదేపా)

నియోజకవర్గం: రామచంద్రపురం
విద్యార్హత: బీఎస్సీ, ఎల్ఎల్‌బీ

రాజకీయ అనుభవం: శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన సుభాష్ తాత సత్తిరాజు.. తండ్రి సత్యం చెరు రెండుదఫాలు చొప్పున అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్లుగా పనిచేశారు. తల్లి కృష్ణకుమారి ప్రస్తుతం కౌన్సిలర్.. ఎస్ఏఎఫ్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాల ద్వారా శెట్టిబలిజ సామాజికవర్గంలో సుభాష్ పట్టు సాధించారు. వైకాపా రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. అమలాపురం అల్లర్ల ఘటన తర్వాత వైకాపా నాయకులతో విభేదాలు రావడంతో తెదేపాలో చేరారు. తాజా ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా నెగ్గారు.

వ్యక్తిగత వివరాలు: భార్య- లక్ష్మీ సునీతబీ కవల పిల్లలు- సత్య దివిత, సత్య దీక్షిత

## పేరు: కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా)

నియోజకవర్గం: గజపతినగరం (విజయనగరం జిల్లా)
వయసు: 42
విద్యార్హత: కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ

రాజకీయ అనుభవం: కొండపల్లి కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తాత పైడితల్లినాయుడు మూడుసార్లు బొబ్బిలి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. తండ్రి కొండలరావు మండల పరిషత్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసిన శ్రీనివాస్ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ ఎన్నికల్లో అనూహ్యంగా తెరపైకి వచ్చిన ఆయన తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి.. మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పల నర్సయ్యపై 24,302 ఓట్ల మెజార్టీతో విజయదుందుభి మోగించారు.

## పేరు: ఎన్ఎండీ ఫరూక్ (తెదేపా)

నియోజకవర్గం: నంద్యాల (నంద్యాల జిల్లా )
వయసు: 74
విద్యార్హత: పీయూసీ

రాజకీయ అనుభవం: 1981లో నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించారు. 1985లో తొలిసారి నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొంది.. అప్పట్లో చక్కెర పరిశ్రమ మంత్రిగా పనిచేశారు. 1994లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1999లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది, మున్సిపల్ శాఖ, విద్యాశాఖ, ఉర్దూ అకాడమీ మంత్రిగా పనిచేశారు. 2017లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2017-18లో శాసనమండలి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2018-19 మధ్య ఆరోగ్యశాఖ, మైనార్టీ శాఖల మంత్రిగా వ్యవహరించారు.

వ్యక్తిగత వివరాలు: భార్య- షాహినాజ్ బేగంబీ సంతానం: ఐదుగురు కుమారులు

## పేరు: ఆనం రామనారాయణ రెడ్డి (తెదేపా)

నియోజకవర్గం: ఆత్మకూరు (నెల్లూరు జిల్లా)
వయసు: 72
విద్యార్హత: బీకాం, బీఎల్

రాజకీయ అనుభవం: 1983లో నెల్లూరు అసెంబ్లీ ఎన్నికల్లో కేవీఎస్ రెడ్డిపై తెదేపా అభ్యర్థిగా విజయం సాధించారు. 1984లో రాష్ట్ర క్రీడామండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. 1985లో రాపూరు అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా తరఫున గెలుపొంది ఆర్అండ్‌బీ మంత్రిగా పనిచేశారు. 1989 రాపూరు నుంచి ఓడిపోయి.. 1990లో ఏపీ వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 1991లో కాంగ్రెస్ పార్టీలో చేరి 1999లో, 2004లోనూ రాపూరు నుంచి మళ్లీ వరుసగా గెలుపొందారు. రాష్ట్ర సమాచార టూరిజం శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో ఆత్మకూరు నుంచి గెలిచి మున్సిపల్ మంత్రిగా వ్యవహరించారు. మాజీ సీఎంలు రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలోనూ పనిచేశారు.

వ్యక్తిగత వివరాలు: కుటుంబంలో ఏసీ సుబ్బారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డి మంత్రులుగా వ్యవహరించారు.

## పేరు: మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (తెదేపా)

నియోజకవర్గం: రాయచోటి (అన్నమయ్య జిల్లా)
వయసు: 43
విద్యార్హత: బీడీఎస్

రాజకీయ అనుభవం: ఈయన తండ్రి దివంగత ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొందారు. రాంప్రసాద్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు మండిపల్లి నారాయణరెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారు. సమైక్యాంధ్ర పార్టీ తరఫున రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. 2023 డిసెంబర్‌లో తెదేపాలో చేరారు. ఇటీవలి ఎన్నికల్లో వైకాపాకు గట్టి పట్టున్న రాయచోటిలో 2495 ఓట్ల మెజార్టీతో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారు.

వ్యక్తిగత వివరాలు: తండ్రి దివంగత మండిపల్లి నాగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే. తల్లి సుశీలమ్మ చిన్నమండ్యం మండలం ఎంపీపీగా పనిచేశారు. భార్య హరిత, సంతానం - నిశ్చల్ నాగిరెడ్డి, నాగ వైష్ణవి రెడ్డి

## పేరు: కొలుసు పార్థసారథి

నియోజకవర్గం: నూజివీడు (ఏలూరు జిల్లా)
వయసు: 59

రాజకీయ అనుభవం: ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. తండ్రి కొలుసు పెద్దారెడ్డయ్య మచిలీపట్నం లోక్‌సభ నుంచి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన 2004లో తొలుత పామర్రు నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2019లో పెనమలూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేశారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందే తెదేపాలో చేరి నూజివీడు నుంచి గెలుపొందారు.

## పేరు: సత్యకుమార్ యాదవ్ (భాజపా)

నియోజకవర్గం: ధర్మవరం
వయసు: 53
విద్యార్హత: ఎంఏ (పొలిటికల్ సైన్స్)

రాజకీయ అనుభవం: ద్యార్థి దశలోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. మదనపల్లిలో చదువుకుంటున్న సమయంలో ఏబీవీపీ తరఫున కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి వద్ద కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. సత్యకుమార్ సేవలను గుర్తించిన భాజపా 2018లో జాతీయ కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఆయన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల సహ ఇన్‌ఛార్జిగా, అండమాన్ నికోబార్ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.

# చంద్రబాబు క్యాబినెట్‌లో ఈ ముగ్గురూ వెరీ స్పెషల్



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఏపీ సీఎంగా చంద్రబాబుతో పాటు మొత్తం 24మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక వీరిలో 17మంది తొలిసారి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.మొత్తం మంత్రివర్గంలో ముగ్గురు మహిళలకు అవకాశం దక్కింది. అయితే ఈ ముగ్గురు తెలుగు దేశం పార్టీకి చెందిన వారే కావడం ఒక విశేషం కాగా, ఈ ముగ్గురు కూడా తొలిసారి మంత్రులుగా అవకాశం దక్కించుకోవడం వెరీ స్పెషల్.ఇక మహిళా మంత్రులుగా అవకాశం దక్కించుకున్న వారి వివరాల్లోకి వెళితే మాజీ ఎమ్మెల్యే, టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత 2014 ఎన్నికలలో పాయకరావుపేట నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వంగలపూడి అనిత 2018లో టిటిడి బోర్డు సభ్యురాలుగా పనిచేశారు. 2019 ఎన్నికలలో కొవ్వూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి వైసిపి నేత తానేటి వనిత చేతిలో ఓటమి పాలయ్యారు.ఆపై 2021లో తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నియమితురాలై గత ప్రభుత్వంతో పెద్ద ఎత్తున పోరాటమే చేశారు .ఇక ప్రస్తుతం మళ్ళీ పాయకరావుపేట ఎమ్మెల్యేగా కంబాల జోగులు పై 43,727 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నేడు ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు సామాజిక సమీకరణాలలో భాగంగా మంత్రివర్గంలో స్థానం దక్కింది.మరో మహిళా మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1999 లో కాంగ్రెస్ పార్టీ నుండి సాలూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి రాజేంద్ర ప్రతాప్ భంజ్ దేవ్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి 2009 ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం నుండి పీడిక రాజన్న దొర చేతిలో ఓడిపోయారు. ఆపై 2015లో శాసనమండలి సభ్యురాలుగా ఎన్నికై 2021 వరకు పనిచేశారు. 2020 నుండి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలిగా పని చేస్తున్న ఆమె ప్రస్తుత ఎన్నికలలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొరను ఓడించి మంత్రి స్థానాన్ని దక్కించు కున్నారు. సామాజిక సమీకరణాలలో సామాజిక సమీకరణా లలో గిరిజన సామాజిక వర్గం నుండి ఆమెకి మంత్రి పదవి దక్కింది.ఇక కురుబ సామాజిక వర్గానికి చెందిన ఎస్ సవిత పెనుగొండ ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మీద తొలిసారి విజయం సాధించారు. బీసీ సామాజిక సమీకరణలో భాగంగా ఎస్ సవితకు మంత్రివర్గంలో స్థానం దక్కింది.చంద్రబాబు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకునే వీరికి అవకాశం కల్పించారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి నితీశ్ గైర్హాజరు - అసలు కారణం..!



అమరావతి :ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసారు. 25 మంది మంత్రులతో ఎన్డీఏ కూటమి కొలువు తీరింది. ప్రధాని మోదీ సహా పలువురు రాజకీయ – సినీ సెలబ్రెటీలు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో మారీదు పార్టీల అభిమానుల ప్రత్యక్షంగా ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. చిరంజీవి, రజనీకాంత్ కార్యక్రమంలో ప్రత్యేకార్షణగా నిలిచారు. అయితే, చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఎన్డీఏ ముఖ్య నేత నితీశ్ గైర్హాజరయ్యారు. దీని వెనుక కారణాల పై ప్రస్తుతం చర్చ జరుగుతోంది.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైంది. కేంద్రంలో టీడీపీ, జేడీ(యూ)కీలకంగా ఉన్నాయి. ఫలితాలు వచ్చిన సమయం నుంచి ప్రధాని మోదీ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం వరకు చంద్రబాబు – నితీశ్ అన్నింటా ముఖ్య భూమిక పోషించారు. కేంద్ర కేబినెట్ లో రెండు పార్టీలు రెండు పదవులు కేంద్రంలో దక్కాయి. చంద్రబాబు తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా నితీశ్ ను ఆహ్వానించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలను స్వయంగా ఆహ్వానం పలికారు. ప్రధాని మోదీతో సహా అమిత్ షా, గడ్కరీ, పలువురు కేంద్ర మంత్రులు..ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి నితీశ్ రాకపోవటం వెనుక కారణం ఏంటనేది ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో చర్చ జరుగుతోంది. నితీవ్ కేంద్రంలో తమకు ఇచ్చిన మంత్రి పదవుల సంఖ్య , శాఖల పైన గుర్రుగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ కారణంగానే రాలేదని ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. అయితే...ప్రధాని మోదీ ఏపీలో కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి హాజరైన చంద్రబాబుకు తాను ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో స్పష్టం చేసారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత ఆలింగనం చేసుకొని అభినందించారు. ఎన్డీఏలో ఎంపీ స్థానాల సంఖ్యా పరంగా బీజేపీ తరువాతి స్థానంలో టీడీపీ ఉంది. అయితే, నితీశ్ ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవటం పైన మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఎక్కడ నెగ్గాలో కాదు, ఎక్కడ తగ్గాలో చూపించిన పవన్, ఆరోజు వదిలేసి ఉంటే ఈ రోజు ?

అమరావతి :ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువుతీరింది. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో సీఎంగా చంద్రబాబు నాయుడు, మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో పాటు పలువురు నాయకులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందు సగర్వంగా కొణిదల పవన్ కల్యాణ అనే నేను అని మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జనసేన అధినేత దెబ్బకు ఇప్పుడు వైసీపీకి చెందిన కొందరు నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఎక్కడ నెగ్గాలో కాదు, ఎక్కడ తగ్గాలో తెలిసిన వాడే పవన్ కల్యాణ్ అని జనసేన చీఫ్ నిరూపించుకున్నాడు. ఆరోజు రచయిత, సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఏ ముహూర్తానా పవన్ కల్యాణ్ కోసం ఈ డైలాగ్ రాశాడో కాని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయన రాజకీయ జీవితంలో కచ్చితంగా ఆ డైలాగ్ కు న్యాయం చేశాడని ఆయన సన్నిహితులు, రాజకీయ నాయకులతో పాటు పవర్ స్టార్ అభిమానులు, ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు అంటున్నారు.జనసేన పార్టీ పెట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్ లో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్న పవన్ కల్యాణ్ టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు ప్రకటించారు. తరువాత రాజకీయ విభేదాలతో టీడీపీకి దూరం అయిన పవన్ కల్యాణ్ 2019లో జరగిన అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు, బీఎస్పీతో పొత్తుపెట్టుకుని పోటీ చేశారు. తాను బలైన టీడీపీ, వైసీపీని ఢీకొడుతున్నానని తెలిసినా పవన్ కల్యాణ్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. సినిమాల్లో సంపాధించిన వందల కోట్ల రూపాయాల డబ్బు రాజకీయాల కోసం ఖర్చు చేశారు.ఆ సందర్బంలో పవన్ కల్యాణ్ ఆయన పోటీ చేసిన రెండు నియోజక వర్గాల్లో ఓడిపోయారు. జనసేన పార్టీ నుంచి గెలిచిన ఒకేఒక్క ఎమ్మెల్యే వైసీపీ గూటికి చేరినా పవన్ కల్యాణ్ ధైర్యంగా నిలబడ్డాడు, తరువాత వైసీపీ ప్రభుత్వం జనసేన కార్యకర్తల మీద దాడులు చేసిందని, తప్పుడు కేసులు పెడుతోందని మండిపడిన



పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగారు. జనసైనికులు, వీర మహిళలను తాను నమ్ముకున్నానని, వారికి అన్యాయం జరిగితే సహించనని వైసీపీ ప్రభుత్వానికి నేరుగా సంకేతాలు ఇచ్చిన పవన్ కల్యాణ్ అప్పటి జగన్ ప్రభుత్వం మీద పోరాటం చేశారు.రానురాను పవన్ కల్యాణ్ కు ఇమేజ్ పెరగడంతో వైసీపీలోని నాయకులు ఆయన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడి బహిరంగంగా ఆయన్ను దూషించడం మొదలుపెట్టారు. అప్పటి వైసీపీ మంత్రుల ఆరోపణలకు పవన్ కల్యాణ్ కౌంటర్ ఇస్తూ వచ్చారు. అయితే ఏ రోజు అయితే వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ముగ్గురు పెళ్లాల గురించి మాట్లాడారో ఆ రోజు కూడా పవన్ కల్యాణ్ సహనం కోల్పోలేదు. నాకు ముగ్గురు భార్యలు అన్న మాట వాస్తవం, నాకు నాలుగో పెళ్లామ్ లేదని, నా నాలుగో పెళ్లామ్ జగన్ అని పవన్ కల్యాణ్ కూడా ఎదురుదాడికి దిగారు.నవ్యాంధ్రప్రదేశ్ కు మంచి నాయకుడు కావాలని అనుకున్న పవన్ కల్యాణ్ సినిమాలను పక్కన పెల్లి జనసైనికులను ఏకం చెయ్యడానికి సిద్దం అయ్యారు, అనుకున్నట్లే జరిగింది. అయితే ఏ రోజు అయితే జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపించిందో ఆ రోజు వైసీపీ నాయకుల తలరాతలు మారడం మొదలైనాయి. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును పరామర్శించిన పవన్ కల్యాణ్ అదే జైలు బయటకు వచ్చి తాను టీడీపీతో పొత్తుపెట్టుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు.రాజకీయాల్లో శాస్వత శత్రువులు, శాస్వత మిత్రులు ఉండరి పవన్ కల్యాణ్ నిరూపించారు. జనసేన పార్టీ పెట్టిన రోజు నుంచి కేంద్రంలోని బీజేపీ నాయకులతో మంచి సంబంధాలు పెట్టుకున్న పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తు పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిగా ఎర్పడటానికి సూత్రధారి, పాత్రధారి అన్ని పవన్ కల్యాణ్ అయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, పురందేశ్వరితో మాట్లాడి టీడీపీతో పొత్తు పెట్టుకోవడానికి బీజేపీ హైకమాండ్ ను ఒప్పించారు.ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా పవన్ కల్యాణ్ పావులు కదిపారు. ఇదే సమయంలో జగన్ తో పాటు అప్పటి వైసీపీ మంత్రులు పవన్ కల్యాణ్ ను వ్యకిగత దూషణలతో మాట్లాడిన పవన్ కల్యాణ్ కుంగిపోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోరాటం చేసిన పవన్ కల్యాణ్ వైసీపీ వ్యతిక ఓట్లు చీలిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కేవలం 21 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినా పవన్ కల్యాణ్ కుంగిపోలేదు.పవన్ కల్యాణ్ తీసుకున్న జాగ్రత్తలతో జగన్ వ్యతిరేక ఓటు బ్యాంకును ఏకం చేసిన పవన్ కల్యాణ్ నేడు ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి కారణం అయ్యారు. ఆ రోజు పవన్ కల్యాణ్ ను ఎందుకు రెచ్చగొట్టామురా దేవుడా అని కొందరు వైసీపీ నాయకులు అంటున్నారు. పవన్ కల్యాణ్ అతనిపాటికి అతను సినిమాలు తీసుకుంటుంటే రెచ్చగొట్టిన వైసీపీ నాయకులు ఈరోజు తలలు పట్టుకుంటున్నారు. మొత్తం మీద రాజకీయాల్లో ఓపిక ఉంటే ఏదైనా సాధించవచ్చు అని పవన్ కల్యాణ్ అక్షరాల నిరూపించారని సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు అంటున్నారు.

# భువనేశ్వరిపై బాలయ్య, పవన్ కళ్యాణ్ పై చిరంజీవి.. ఆత్మీయానురాగాల సమాహారం ఏపీ మంత్రుల ప్రమాణం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం సాధించడంతో నేడు టిడిపి బిజెపి జనసేన కూటమి నుంచి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తోపాటు మొత్తం 25 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార ఘట్టం ఆద్యంతం ఉద్వేగ భరితంగా సాగింది.ఐదేళ్ళ పోరాటం అందరి కళ్ళ ముందు కనిపించింది.

**భావోద్వేగాల సమాహారంగా ఏపీ మంత్రుల ప్రమాణం**

భావోద్వేగాల మధ్య, ఆత్మీయ ఆలింగనాల మధ్య, ఒకరిపై ఒకరు చూపించే అనురాగాలకు ప్రతీకగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో కొన్ని ఆసక్తికరమైన ఘట్టాలు ఏపీ మంత్రుల ప్రమాణ స్వీకారం ఆత్మీయత అనురాగాల సమాహారంగా చూపించాయి. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమకు ప్రతీకగా నిలిచాయి.

**భువనేశ్వరిపై బాలయ్య ప్రేమ**

ఏపీ సీఎం గా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్నవేళ వేదిక పైన జరిగిన ఆసక్తికర సంఘటనలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ వేదిక పైన ఉన్న భువనేశ్వరిపై చూపించిన ప్రేమ, ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. ప్రమాణ స్వీకారం సందర్భంగా నారా, నందమూరి ఫ్యామిలీ మెంబర్లు కన్నీరు పెట్టుకున్న ఘటనలు అందరినీ ఉద్వేగానికి లోను చేశాయి.

**తలపై ముద్దు పెట్టి ఆశీర్వదించిన బాలయ్య**

నారా చంద్రబాబు నాయుడు అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం ప్రారంభించగానే నందమూరి రామకృష్ణ, ఘట్టమనేని శేషగిరిరావు తదితరులు భావోద్వేగానికి గురయ్యారు. అలాగే వేదికపై ఉన్న భువనేశ్వరి వద్దకు వచ్చి హిందూపురం ఎమ్మెల్యే, సోదరుడు బాలకృష్ణ ఆమె తలపై ముద్దు పెట్టి ఆశీర్వదించి వెళ్లారు. ఇది అన్నా చెల్లెళ్ళ మధ్య ఆత్మీయానురాగాలకు ప్రతీకగా నిలిచింది.

**అన్న కాళ్ళకు మొక్కిన పవన్ కళ్యాణ్**

అంతేకాదు మరోవైపు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకార సమయంలో వేదికపై ఉన్న చిరంజీవి కూడా భావోద్వేగానికి గురయ్యారు. చిరంజీవి ఫ్యామిలీ అంతా పవన్ కు మద్దతుగా అక్కడకు వచ్చి అమితానందం పొందారు. ప్రమాణ స్వీకారం తర్వాత వేదికపై ఉన్న పెద్దలందరికీ నమస్కరించిన పవన్ కళ్యాణ్ నేరుగా తన అన్నయ్య చిరంజీవి వద్దకు వెళ్లి ఆయనకు పాదాభివందనం చేశారు. చిరంజీవి తన సోదరుడిని ఆలింగనం చేసుకొని గుండెలకు హత్తుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రెండుసార్లు అదే ఫ్యామిలీ ప్రతిపాదన, 29 ఏళ్లలో చంద్రబాబు రికార్డు ఇదే, ఎన్టీఆర్ అల్లుడు !

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్బంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, సూపర్ స్టార్ రజనీకాంత్, మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ తో పాటు సినీ పరిశ్రమకు చెందిన హీరోలు, దర్శకులు, నిర్మాతలతో పాటు పలు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైనారు.చంద్రబాబు నాయుడు ఓ అరుదైన రికార్డుకు సృష్టించారు.1995లో నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సందర్బంలో నారా చంద్రబాబు నాయుడిని టీడీపీ శాసనసభా పక్ష నాయకుడిగా చంద్రబాబు నాయుడు పేరును ఆయన తోడల్లుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతిపాదించారు. దగ్గుబాటి వెంకటేశ్వర రావు ఎన్టీఆర్ కుమార్తె పురేందేశ్వరి భర్త. ఎన్టీఆర్ ఇద్దరు అల్లుళ్ల దగ్గుబాటు వెంకటేశ్వర రావు, నారా చంద్రబాబు నాయుడు ఆ సందర్బంలో టీడీపీలో చక్రం తిప్పారు.తరువాత చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎం అయ్యారు. ఆ తరువాత మరో రెండు సార్లు చంద్రబాబు సీఎం అయ్యారు. ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. ఎన్డీఏ శాసనసభా పక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడి పేరును పవన్ కల్యాణ్ తో పాటు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రతిపాదించారు.1995లో చంద్రబాబు పేరును ఆయన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర్ రావు ప్రతిపాదించారు. సరిగ్గా 29 ఏళ్ల తరువాత అదే చంద్రబాబును సీఎంగా ఆయన వదిన దగ్గుబాటి పురందేశ్వరి ప్రతిపాదించారు. దంపతులు ఇద్దరు చంద్రబాబు నాయుడి పేరును 29 ఏళ్లలో రెండు సార్లు సీఎంగా




ప్రతిపాదించడంతో చంద్రబాబు రికార్డు సృష్టించారు.మొత్తం మీద నారా కుటుంబం, దగ్గుబాటి కుటుంబ ఇప్పుడు ఒక్కటి కావడంతో రెండు కుటుంబాలు హ్యాపీగా ఉన్నాయని వారి సన్నిహితులు అంటున్నారు.

# మెగా బ్రదర్స్‌తో మోదీ సందడి - భవిష్యత్ పై సంకేతాలు..!

అమరావతి :ఏపీలో కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార వేళ ఆసక్తి కర పరిణామం చోటు చేసుకుంది. ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత ప్రధాని మోదీని పవన్ కల్యాణ్ అన్నయ్య చిరంజీవి వద్దకు తీసుకెళ్లారు.ఆ సమయంలో ప్రధాని మోదీ మెగా బ్రదర్స్ తో సందడి చేసారు. ప్రత్యేకంగా చిరంజీవి– పవన్ చేతులు పైకి లేపి అభివాదం చేసారు. పవన్ ను ప్రధాని సమక్షంలోనే చిరంజీవి ప్రశంసించారు. మెగా బ్రదర్స్ ఇద్దరిని మోదీ ప్రశంసించారు. అదే సమయంలో రాజకీయంగానూ కొత్త చర్చకు కారణమయ్యారు.

**మోదీ ప్రత్యేక ప్రశంసలు**

ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ హజర య్యారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబును ఆలింగనం చేసుకున్న ప్రధాని అభినందించారు. ప్రమాణ స్వీకా రం చేసిన ప్రతీ మంత్రి నేరుగా ప్రధాని వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక..చంద్రబాబు తరువాత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేసారు. పవన్ ను ప్రధాని మోదీ ప్రత్యేకంగా



అభినందించారు. పాదాభివందన చేసే ప్రయత్నాన్ని వారిం చారు. పవన్ ఆ వెంటనే అన్నయ్య చిరంజీవికి పాదాభివందనం చేసారు.

**మెగా బ్రదర్స్ తో సందడి**

మంత్రులు వరుసగా ప్రమాణ స్వీకారం తరువాత ప్రధాని తో పవన్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రధానిని తన అన్నయ్య వద్దకు తీసుకెళ్లారు. చిరంజీవిని చూసిన వెంటే ప్రధాని అభినందించారు. ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి, పవన్ ను కలిపి ఇద్దరు చేతులు పైకి లేపి అభివాదం చేసారు. మెగా బ్రదర్స్ భజం తడుతూ అభినందించారు. ఆ సమయంలో తమ్ముడి సమర్ధత గురించి చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇద్దరూ ఇద్దరే అంటూ ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం తరువాత ఈ సన్నివేశం చూస్తూ మెగా కుటుంబం ఉద్వేగానికి లోనైంది.

**రాజకీయ సంకేతాలు**


ఇదే సమయంలో మెగా బ్రదర్స్ తో ప్రధాని మోదీ సందడి చేయటం..ప్రమణ స్వీకారం వేళ ప్రత్యేకార్షణగా నిలిచింది. భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు నాందిగా నిలిచిందనే విశ్లేషణలు ఉన్నాయి. ఏపీలో మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చింది. ఏపీలో మూడు ఎంపీ, ఆరు ఎమ్మెల్యే స్థానాలు గెలిచిన బీజేపీ భవిష్యత్ పైన ఆశతో ఉంది. దీంతో..రాష్ట్రంలో మంచి ప్రజాకర్షణ ఉన్న వ్యక్తులుగా మెగా బ్రదర్స్ ఉన్నారు. పవన్ – మోదీ మధ్య ఇప్పటికే ప్రత్యేక అనుబంధం ఉంది. చిరంజీవిని సైతం తమతో కలుపుకోవాలనేది ప్రధాని మోదీ ఆలోచనగా కనిపిస్తోంది. దీంతో..మెగా బ్రదర్స్ సహకారంతో బీజేపీ రానున్న రోజుల్లో అమలు చేసే రాజకీయ వ్యూహాల పైన ఆసక్తి మొదలైంది.

# More than 1.5 million foreign pilgrims arrive in Makkah for Hajj

Muslim worshippers pray around the Kaaba at the Grand Mosque in Makkah, Saudi Arabia on Tuesday. AFPMuslim pilgrims have been streaming into Saudi Arabia's holy city of Makkah ahead of the start of the Hajj later this week, as the annual pilgrimage returns to its monumental scale.Saudi officials say more than 1.5 million foreign pilgrims have arrived in the country by Tuesday, the vast majority by air, from across the world. More are expected, and hundreds of thousands of Saudis and others living in Saudi Arabia will also join them when the pilgrimage officially begins on Friday.Saudi Government agencies in Madinah are intensifying efforts as the 5th of the month of Dhu Al-Hijjah (Tuesday, 11th June) is the peak day for transferring remaining pilgrims from Madinah to Makkah by bus round the clock, through the designated stations and the Mosque of Miqat Dhu Al-Hulayfah, Saudi Press Agency (SPA) reported on Tuesday.Today, Hijra Road in Madinah will witness much movement as pilgrims will be transported to Makkah, supported by security and health services to ensure organised transportation.General Syndicate of Cars Madinah branch Director Mazen Tharwat told the SPA that the syndicate mobilised all cadres and vehicles to prepare the buses transporting pilgrims to the holy sites. He added that field teams and mobile maintenance workshops are in place along the Hijra Road linking Madinah and Makkah, and that support centres supervise the flow of pilgrim bus movement to Makkah.Muslim worshippers walk at the Grand Mosque in Saudi Arabia's holy city of Makkah on Tuesday. AFPTharwat further said that more than 1,700 buses were ready to leave Madinah for Makkah, having been inspected by a speciali sed technical team to ensure that pilgrims enjoy a comfortable ride.

**Ban on unauthorised vehicles**

